




సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం 15, అక్టోబర్ 2024 8 పేజీలు






- ఆత్మ స్థైర్యమే ఆయుధంగా నడుస్తూ
- సమాజ సేవలో అడుగు ముందుకు
- అందరూ చదవాలి ..అందరూ ఎదగాలి
- పల్లె జనం గుండెల్లో ప్రతిమై నిలిచిన కల్పన చౌదరి

# కొల్లి ఫౌండేషన్
# సేవల రూప" కల్పన"



కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్ ) - సమాజంలో అనుసరిస్తున్న స్థితిగతులను అంచనా వేసి ఆమె ఆలోచన సరళిలో ఎన్ని అవాంతరాలు ఎదురైనప్పటికి అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు ఆమె వేసే ప్రతి అడుగు సమాజ శ్రేయస్సుకోసమే. ఆర్థిక భారమై చదువు మధ్యలో ఆపేసి బతుకు చీద్రం చేసుకుంటున్న ఎందరో నిరక్షరాస్యులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ అందరు చదవాలి అందరు ఏదగాలి అనే నినాదం వైపుకు మరలిస్తుంది. ఏందరో మహిళలు ప్రతిభ పాఠావళి ఉన్నప్పటికి వారి ప్రతిభకు గుర్తింపు లేకుండా సమాజంలో నిస్సాయతకు గురైన మహిళల పట్ల నేనున్నానంటు అభయమిస్తూ ఇబ్బందులు ఏదుర్కొంటున్న వాటన్నింటిని లేక్క చేయకుండా మడమతిప్పని మహిళగా సమజా సేవలో సివంగీగా పేరు తేచ్చుకోవడమే కాకుండా సమాజంలో మహిళ సాధికారిత సాధనే లక్ష్యంగా ఆమె నిత్యం కృషి చేస్తుంది.

4లో

## ప్రజావాణిలో
## దరఖాస్తుల వెల్లువ

- పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి
- అదనపు కలెక్టర్ వేణుగోపాల్

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)- ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి న్యాయసమతమైన పరిష్కరించే అవకాశం ఉన్న వాటిని సంబంధిత అధికారులు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల ఆయా శాఖల అధికారులకు కేటాయించారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.



2లో




నడి రోడ్డుపై ఎండలో బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు

జాతీయ రహదారిపై జరగనాని ప్రమాదం జరిగితే బాధ్యులెవరు

ప్రకటనలకే తప్పితే ఆచరణలోకి నోచుకోని బస్టాండ్

## బస్టాండ్ ఉన్నా ప్రయాణికులకు
## తప్పని తిప్పలు

చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్)- నిత్యం వందల సంఖ్యలో వివిధ ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ ప్రయాణికులకు తిప్పలు తప్పడం లేదు. దాతలు సహాయంతో ఏర్పాటు చేసిన బస్టాండ్ లో కనీస వసతులు, బస్సులు లోనికి రాకపోవడంతో ప్రయాణికుల అవస్థతలు వర్ణనాతీతం. దీంతో చేసేది ఏమీ లేక ప్రయాణికులు జాతీయ రహదారిపై ఎండకు, ఎండుతూ వానకు తడుస్తూ బస్సుల కోసం ఎదురుచూస్తు అవస్థలు పడుతున్నారు.. విజయదశమి సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి సొంత గ్రామాలకు వచ్చిన ప్రయాణికులు, పండగ చూసుకుని సోమవారం తిరుగు ప్రయాణం అయ్యారు. చంద్రుగొండ బస్టాండ్ వద్దకు వచ్చిన ప్రయాణికులకు ఆర్టిసి బస్టాండ్‌లో

2లో

# బస్టాండ్ ఉన్నా ప్రయాణికులకు తప్పని తిప్పలు





మొదటి పేజీ తరువాయి

వసతులు లేక పోగా కనీసం బస్సులు బస్టాండ్ లో ఆగకపోవడంతో చేసేదేమీ లేక ఇందిరాగాంధీ సెంటర్ మూలమలుపు జాతీయ రహదారిపై ప్రయాణికులు నిలుచున్నారు. ప్రమాద భరితంగా ఉన్న మూలమలుపు వద్ద ఎటునుంచి ఏ ప్రమాదం వస్తుందోనని ప్రయాణికులు తమ పిల్లలను, ముసలి వారిని, కాపాడుకుంటూ బిక్కుబిక్కుమంటు ఆందోళన చెందారు. ఆర్టీసీ బస్సులు కూడా మూలమలుపు వద్దనే ఆపి ప్రయాణికులు ఎక్కించుకోవడంతో ట్రాఫిక్ ఇబ్బందులు కూడా కలుగుతున్నాయి. ఆర్టీసీ అధికారులు మాత్రం ఆర్టీసీ బస్టాండ్ మరమ్మత్తులకు నిధులు మంజూరయ్యాయని పనులు చేపడుతున్నామని ప్రకటనలకే పరిమితం అవుతున్నారు తప్పితే కనీసం బస్టాండ్ ను వినియోగంలో తేవాలనే ఆలోచన లేకపోవడం సిగ్గుచేటని ప్రయాణికులతో పాటు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మూలమలుపు వద్ద జరగరాని ప్రమాదం జరిగితే దానికి ఆర్టీసీ అధికారులు బాధ్యత వహిస్తారా అంటూ ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు మూలమలుపు వద్ద బస్సులు ఆపకుండా బస్టాండ్ వద్దనే బస్సులు ఆగేలా చర్యలు తీసుకోవాలని, బస్టాండ్‌లో మరమ్మత్తులు త్వరితగతిన వేగంతో పూర్తిచేసి, ప్రయాణికులకు ఇబ్బంది కలవకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజావాణిలో దరఖాస్తుల వెల్లువ

## పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### అదనపు కలెక్టర్ వేణుగోపాల్



టేకులపల్లి మండలం పాను గోతు తండాకు చెందిన దివ్యాంగుడైన భూక్య మంగి తనకు సరైన ఇల్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని, తెలంగాణ ప్రభుత్వం ఇంటి కోసం పెట్టే ఏ పథకానికి అయినా తనను మొదటి విడతలోనే అర్హులుగా ప్రకటించాలని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలన కోసం హౌసింగ్ శాఖకు పంపించారు. మణుగూరు విటల్ రావునగర్ కు దివ్యాంగుడైన రావుల కుమారస్వామి తాను మణుగూరు మున్సిపా లిటీలో వాటర్ బిల్ కలెక్టర్ గా, వాల్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న సమయం లో తనకు పెద్ద ప్రమాదం జరిగిందని అందువల్ల తాను విధులకు హాజరుకాలేకపోయానని మొరపెట్టుకున్నారు. ప్రమాద సమయం లో తన ఉద్యోగానికి ఏ ఉపద్రవం లేదని, తిరిగి తీసుకుంటామని మాట ఇచ్చారని చెప్పుకొచ్చారు. కాస్త ఆరోగ్యం కుదరట పడ్డాక కలెక్టర్, సబ్ కలెక్టర్ దగ్గర నుంచి అనుమతి పత్రం తెస్తే ఉద్యోగం ఇస్తామని కమిషనర్ ఇబ్బంది పెడుతున్నారని వాపోయారు. బాధితుడికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మణుగూరు మున్సిపల్ కమిషనర్ కు స్పష్టం చేశారు. బొల్లోరి గూడెం న్యూ పాల్వంచ మండలం కు చెందిన బొల్లి రవి గృహ జ్యోతి పథకం కింద జీరో బిల్ అందటం లేదని తమకు ఉచిత కరెంట్ ఇప్పించాలని కోరుతూ చేసిన దరఖాస్తును విద్యుత్ శాఖకు అందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యువతను ప్రోత్సహించేందుకే సిఎం కప్

## టార్చ్ ర్యాలీలో పాల్గొనాలని పిలుపినిచ్చిన ఇంచార్జ్ ఎంపీడీవో రవి

జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్) క్రీడలు,క్రీడా కార్యకలాపాలను ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందని జూలూరుపాడు మండల ఇన్చార్జ్ ఎంపీడీవో తాళ్లూరి రవి ఒక ప్రకటనలో తెలిపారు.క్రీడలను గ్రామీణ అట్టడుగు స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడానికి ముఖ్యమంత్రి కప్‌ను నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. 2024 రాష్ట్రవ్యాప్తంగా వివిధ విభాగాలలో గ్రామ,మండల,జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిష్ఠాత్మకంగా ఆటల పోటీలు నిర్వహించి యువతలో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు పూనుకుందన్నారు.కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో మంగళవారం సింబాలిక్ టార్చ్ రిలేను నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.ముఖ్యమంత్రి కప్ (సిఎం కప్)2024 ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇంచార్జ్ ఎంపీడీవో రవి తెలిపారు.టార్చ్ ర్యాలీ మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని మండలంలోని యువకులు,క్రీడాకారులు ప్రజలందరూ పాల్గొనాలని కోరారు.

# కానిస్టేబుల్ సాగర్ కుటుంబానికి న్యాయం చేయాలి

## జిల్లా ఎస్పీకి వినతి పత్రం ఇచ్చిన సేవాలాల్ సేన జిల్లా కమిటీ



కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) – కానిస్టేబుల్ సాగర్ కుటుంబానికి న్యాయం చేయాలని జిల్లా ఎస్పీని కలిసి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని సేవాలాల్ సేన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు ధరావత్ ప్రేమ్చంద్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం సేవాలాల్ సేన ఆధ్వర్యంలో జరగవలసిన ఎస్పీ ఆఫీసు ముట్టడినీ, విరమించుకొని ఎస్పీని కలిసి వినతి పత్రం అందచేసి వారు మాట్లాడుతూ భూక్యా సాగర్ నాయక్ మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని, భూక్యా సాగర్ నాయక్ కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరారు. అదేవిధంగా సాగర్ నాయక్ భార్యకు గ్రూప్-2 ఉద్యోగం ఇవ్వాలని, వారి పిల్లలకు ఫ్రీ ఎడ్యుకేషన్ ఇవ్వాలని, ఏదైతే భూక్యా సాగర్‌నాయక్ తన వాంగ్మూలంలో ప్రస్తావించిన పేర్లను పరిగణలోకి తీసుకొని వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు, పీడీ యాక్ట్ కేసు పెట్టి వారిని శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, సేవాలాల్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు శీనునాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్యా రవిరాథోడ్, రాష్ట్ర కార్యదర్శి భూక్యా శీనునాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజునాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ రమేష్ నాయక్, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు బోడ బాలునాయక్, ఇల్లందు మండల అధ్యక్షుడు వాంకుడు రమేష్ నాయక్, బూర్గంపాడు మండల అధ్యక్షులు సపావట్ సీతారాం నాయక్, బూర్గంపాడు ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్, రైతుసేన అధ్యక్షులు బద్రు నాయక్, విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేష్ నాయక్, పాల్వంచ మండల అధ్యక్షులు ధరం సోత్ పవన్ కళ్యాణ్‌నాయక్, జూలూరుపాడు మండలాధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి

## కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చూసుకుంటా

### ఎమ్మెల్యే రాందాస్ నాయక్




ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్ : గంజాయి కేసులో పలు ఆరోపణలు ఎదుర్కొంటూ ఆత్మహత్య చేసుకున్న కానిస్టేబుల్ సాగర్ మరణానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని, జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి కుటుంబానికి న్యాయం జరిగే విధంగా అన్ని చర్యలు తీసుకుంటానని వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాస్ నాయక్అన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సాగర్ మృతదేహాన్ని సోమవారం సాయంత్రం హైదరాబాద్ నుండి ఇంటికి తీసుకొచ్చారు. మృతదేహం పై ఎమ్మెల్యే పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. భార్య పిల్లలను కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబానికి న్యాయం జరిగే విధంగా అన్ని చర్యలు తీసుకుంటానని హామీలు ఇచ్చారు. మృతదేహం ఏనుకూరు రాగానే తోటి స్నేహితులు,కుటుంబ సభ్యులు,బంధువులు, జన్నారం క్రాస్ రోడ్ నుండి ఇంటి వద్దకు పోలీసు బందోబస్తు మధ్య ఊరేగింపుగా మృతదేహాన్ని ఇంటి వద్దకు చేర్చారు. మృతదేహం ఇంటికి రాగానే బంధువులు భార్య పిల్లలు రోధించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది. సాగర్ మృతదేహం ఇంటి వద్దకు వచ్చిందని విషయం తెలుసుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మృతదేహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దహన సంస్కార కార్యక్రమాని. కుటుంబ సభ్యులకు లక్ష ఇరవై వేల రూపాయలు అందజేశారు అనంతరం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఎస్పీ రోహిత్ ఇరువురు కలిసి మాట్లాడి ప్రభుత్వ పరంగా సాగర కుటుంబానికి అన్ని విధాల న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని కుటుంబానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోభద్రాద్రి కొత్తగూడెం జిల్లా,ఖమ్మం జిల్లాలోని, పోలీస్ అధికారులతో పాటు అన్ని పార్టీల రాజకీయ నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

# నవభారత్ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రారంభమైన పవిత్రోత్సవాలు



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – మండలపరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నవనగర్‌లో పవిత్రోత్సవాలు ఈ నెల 14 నుండి 17వ తేదీ వరకు అత్యంత వైభవంగా దేవస్థాన అర్చకుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఎన్.శేషాచార్యులు తెలిపారు. సోమవారం ప్రారంభమైన పవిత్ర ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 16 న దేవస్థానంలో పురవీధుల్లో ఊరేగింపు, 17వ తేదీన పూర్ణాహుతి, నవ కలశాలకు తిరుమంజనం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. స్వామివారి సేవలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి తీర్థ ప్రసాదాలు స్వీకరించాల్సిందిగా కోరారు.

# నేడు జెవిఆర్ ఓసిలో ఐఎన్‌టియుసి సమావేశం

## ముఖ్యఅతిథిగా హాజరు కానున్న జనక్‌ప్రసాద్



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని సత్తుపల్లిలో గల జెవిఆర్‌ఓసిలో మొదటి షిఫ్ట్ సమయంలో ఐఎన్‌టియుసి కార్యకర్తలు సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఆ యూనియన్ ఏరియా ఉపాధ్యక్షులు ఎండి.రజాక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి యూనియన్ సెక్రటరీ జనరల్, మినిమం వేజ్‌బోర్డు చైర్మన్ జనక్‌ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. జెవిఆర్‌ఓసిలో జరిగే గేట్‌మీటింగ్‌లో ఆయన పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశానికి నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సూర్య www.suryaa.com
మంగళవారం 15, అక్టోబర్ 2024

# ఇల్లందు అధ్యాపకుడికి డాక్టరేట్

### అభినందించిన ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాజనీతి శాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్న రాజు కు డాక్టరేట్ లభించింది. కాకతీయ విశ్వవిద్యాలయ రాజనీతి శాస్త్ర సీనియర్ ప్రొఫెసర్ బి సంజీవరెడ్డి పర్యవేక్షణలో భారత్ –చైనా దేశాలు, ఉమ్మడిశక్తిగా ఉద్భవించినట్లైతే ప్రపంచ క్రమాన్ని మార్చి వేయగలవు అనే అంశంపై పరిశోధన చేసిన రాజు డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై. చిన్నప్పయ్య రాజును అభినందిస్తూ నేటి ప్రపంచంలో అధ్యాపకులందరూ కూడా తమ వృత్తి బోధనలో విద్యా ప్రమాణాలను పెంచుకోవాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు టీ ప్రభాకర్ రావు, పి కృష్ణవేణి, డాక్టర్ బి నాగేశ్వరరావు, డాక్టర్ బి శ్రీదేవి ,డాక్టర్ రాకేశ్ శ్రీరామ ,డాక్టర్ యం వెంకటేశ్వరరావు , పగిడిపల్లి వెంకటేశ్వర్లు, జి శేఖర్, టి రాజు, బి సరిత, టి సురేందర్ యస్ ఈశ్వర్, డి.వెంకటేశ్వర్లు , టి శ్రీకాంత్, వైయు కుమార్, పి లక్ష్మణరావు ,వై సుజాత ,ఇమామ్ ,రియాజ్ విద్యార్థులు అభినందించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో ఉన్నటువంటి 8 ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనూ మల్లెలమడుగులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ తుక్కాని మధుసూదన్ రెడ్డి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం కంటే ఇప్పుడు మద్దతు ధర ఎక్కువ ప్రకటించింది. ఖరీఫ్ సీజన్లో క్వింటాకు సాధారణ రకం రూ 2300, ఏ గ్రేడ్ రూ 2320 మద్దతు ధరతో పాటు 33 రకాల సన్నధాన్యానికి రూ 500 లను బోనస్ గా ఇవ్వనుందని ఆయన అన్నారు. అదేవిధంగా రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ధాన్యాన్ని ఆరబెట్టి ఫాక్ నిబంధన ప్రకారం కొనుగోలు కేంద్రాల వద్ద అమ్ముకొని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను, బోనస్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఈఓ వెంకట్ సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# మోరంపూడి వెంకటేశ్వరరావు దశదిన ఖర్మలో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..



దమ్మపేట, సూర్య ( మేజర్ న్యూస్) – మండల రాజకీయ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ మోరంపూడి వెంకటేశ్వరరావు ఇటీవల గుండె సంబంధిత వ్యాధితో మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా సోమవారం కుటుంబ సభ్యులు దశదిన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని మోరంపూడి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల తో పాటు మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, దొడ్డాకుల రాజేశ్వరరావు,తదితరులు ఉన్నారు.

# ఇల్లందు బస్సు డిపోలో బస్సుల సంఖ్యను పెంచాలి– అబ్దుల్ నబీ






**ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** ఇల్లందు బస్టాండ్లో ప్రయాణికుల బాధలు వర్ణనాతీతంగా ఉందని, బస్సు డిపోలో బస్సుల సంఖ్యను పెంచాలని సిపిఐఎం మండల పార్టీ కార్యదర్శి జిల్లా నాయకులు అబ్దుల్ నబీ కొత్తగూడెం బస్సు డిపో మేనేజర్, ఆర్టిసి ఎండి సజ్జనార్ లను కోరారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఆన్లైన్లో ఫిర్యాదు చేయనున్నట్టు ఆయన పేర్కొన్నారు. సోమవారం సిపిఎం పార్టీ నేతలు పాత బస్టాండ్, జగదాంబ సెంటర్, గవర్నమెంట్ హాస్పిటల్,జెకె కాలనీ, కరెంట్ ఆఫీస్ బస్ స్టాప్‌లలో ప్రయాణికుల ఇబ్బందులను సర్వే చేశారు. బస్ స్టాప్‌లలో ప్రయాణికులు గుంపులు గుంపులుగా నిలబడి బస్సులు రాక ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యను పరిష్కరించాలని ఆయన ఆర్టీసీ అధికారులను కోరారు. ఆర్టీసీ అధికారుల ముందస్తు ప్రణాళిక లేకపోవడం వలన ప్రయాణికులు అవస్థలు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దసరా పండక్కి ఎక్కడో దూర ప్రాంతాల నుంచి ఇల్లెందుకు వచ్చి తిరిగి వెళ్లాలంటే వారి బాధలు నరకప్రాయంగా ఉందని ప్రయాణికులు పేర్కొంటున్నారని ఆయన తెలిపారు. ఇల్లందు డిపో అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగా వివరిస్తున్నారని డిపో అధికారులు మాత్రం వచ్చామా తిన్నామా వెళ్లేమా అన్నట్టుగా ప్రవర్తిస్తున్నారని కిందిస్థాయి ఉద్యోగులపై నియంత పాలనగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. బస్సుల కోసం వేచి ఉన్న ప్రయాణికులు బస్సులు వేయాలని అధికారులను అడిగితే బస్సులు లేవు స్టాఫ్ ఎక్కువగా లేరు అనే సమాధానం చెబుతున్నారని పేర్కొన్నారు. మేడారం జాతరలోకి అయితే మిగతా జిల్లాలలో తిరిగే బస్సులను ప్రత్యేకంగా నడిపిస్తారని ఆయన అన్నారు. తెలంగాణలో దసరా పండుగ అంటేనే ప్రత్యేకతగా ఉన్న పరిస్థితుల్లో అధిక బస్తులను ఏర్పాటు చేసి ఉంటే ఆర్టీసీకి అధిక ఆదాయం లభించి ఉండేదని ఆయన అన్నారు. సరిపడ బస్సులు లేకపోవడం వలన ప్రైవేటు వాహనాల వారు ప్రయాణికుల దగ్గర అధిక మొత్తంగా డబ్బులు వసూలు చేసి వారిని ఆర్థికంగా దెబ్బతిస్తున్నారని పేర్కొన్నారు.ఇప్పటికైనా ఇల్లందు బస్టాండులో అధిక బస్సులను ఏర్పాటు చేసి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని,ఆర్టీసీ అధికారులను, ఇల్లందు బస్సు డిపోఅధికారులను ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ మన్నె మోహన్ రావు ఆలేటి కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ఆర్ఓయఫ్ఆర్ పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ





కృతజ్ఞతలు తెలిపిన హక్కుదారులు..

**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) –** మండల పరిధిలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆర్ ఓ ఎఫ్ ఆర్ పత్రాలను ములకలపల్లి మండలం పొగళ్లపల్లి గ్రామ భూ హక్కుదారులకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా పత్రాలు భూ హక్కుదారులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు ప్రజలకు అందరికీ అందే విధంగా శాసనసభ్యుడిగా తన ప్రయత్నం తాను చేస్తున్నట్టు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వం నుంచి అందే హక్కులను పూర్తి సహకారంతో అందేలా చూస్తానని ఈ క్రమంలోనే ఆర్ఓఎఫ్ఆర్ పత్రాలను అందుకున్న భూ హక్కు దారులకు త్వరలోనే సోలార్ ద్వారా వ్యవసాయ మోటార్లకు కరెంటు అందిస్తామన్నారు. ఈ క్రమంలోనే ప్రతి ఒక్కరు సోలార్ విద్యుత్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ దిశలోనే పట్టాలు పొందిన రైతులు మళ్ళీ పోడు కొట్టె ప్రయత్నం చేయొద్దన్నారు. అడవులను కాపాడే భాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. రైతులందరూ వ్యవసాయం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు.

# షెడ్యూల్డ్ కులాల విభజన రాజ్యాంగ విరుద్ధం

### మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పాల్ రాజ్



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** షెడ్యూల్డ్ కులాల విభజన రాజ్యాంగ విరుద్ధమని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌలురాజు అన్నారు.సోమవారం భద్రాచలం పట్టణ స్థానిక ఆదర్శనగర్ కాలనీలో పట్టణ అధ్యక్షులు దేగల శివ అధ్యక్షతన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అల్లాడి పౌల్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత 2011 సంవత్సరం జనాభా లెక్కలకు సంబంధం లేకుండ తెలంగాణ ఆవిర్భవించిన నాటి నుండి షెడ్యూల్డ్ కులాల లెక్కలు సేకరించాలని క్రిమిలేయర్ వలన ఎస్సీలకు మాల, మాదిగలకు,ఉద్యోగ, ఉపాధి రంగాలలో పూర్తిగా తీరని నష్టం జరుగుతుందని మాదిగ కులస్తులు ఆలోచన లేకుండ ఆవేశపడుతున్నారని పునర్ ఆలోచించాలని ఆయన అన్నారు. ఆర్టికల్ 341 సుప్రీం తీర్పుకు పూర్తిగా విరుద్ధంగా ఉందని, 59 ఎస్సీ కులాల అభివృద్ధి కోసం మాల, మాదిగలు ఎస్సీ ఉప కులాలు కలసి ఐక్యతతో రాజ్యాంగంలో పొందుపరిచిన ఎస్సీల హక్కుల సాధనకై పోరాటం చేయాలని ఆయన సూచించారు. రాజకీయ పార్టీల నాయకులు అన్నదమ్ముల్లా కలిసి ఉన్న మాల, మాదిగల మధ్య వివక్షత చూపించి వివాదాలు సృష్టించవద్దని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రంలో 30 లక్షల మందికి పైగా మాలలు, మాల అనుబంధ కులాలు ఉన్నాయని ఇట్టి విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిధిలోకి తీసుకోవాలని ఆయన కోరారు.ఆర్టికల్ 341 ప్రకారం పార్లమెంటు సమావేశంలో వర్గీకరణ వంశాన్ని పరిశీలిస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎస్సీ వర్గీకరణ చేసే అధికారం లేదని ఆయన తెలిపారు. న్యాయవ్యవస్థ అయిదుగురు జడ్జిలు క్లియర్‌గా చెప్పిన తర్వాత కూడా కేవలం పంజాబ్ రాష్ట్రానికే పరిమితమైన ఈ ఎస్సీ వర్గీకరణ అంశాన్ని అన్ని రాష్ట్రాలకు వర్తింప చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నం చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. మాలలకు అన్యాయం చేయాలని దిగజారుడు రాజకీయాలు చేసిన చంద్రబాబుకు మాలలు బుద్ధి చెప్పారని, కాంగ్రెస్ ప్రభుత్వము కూడ మాలల పట్ల ఆలోచించి ఎస్సీ కులాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ సర్కార్ పనిచేయాలని మాలలకు అన్యాయం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని, మందకృష్ణ మాదిగ ఒత్తిళ్లకు సీఎం రేవంత్ రెడ్డి తలవొగ్గి ఎస్సీ వర్గీకరణ జరిపితే జరిగే పరిణామాలకు కాంగ్రెస్ పార్టీ నైతిక బాధ్యత వహించాల్సి ఉంటుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విద్యా ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్‌కు సంబంధించిన 35 వేలకు పైగా బ్యాగ్లాగ్ పోస్టులు బర్తి చేయవలసి ఉందని రోస్టర్ విధానాన్ని అమలు పరచడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. ఎస్సీ వర్గీకరణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో వచ్చే నెల చివరి వారంలో జరిగే భారీ బహిరంగ సభకు లక్షలాది మంది మాల మేధావులు, ఉద్యోగులు, విద్యార్థులు, మాల మహిళలు, అనుబంధ సంఘాలు, ప్రజా ప్రతినిధులు, తరలి రావాలని సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అల్లాడి వెంకటేశ్వరరావు, బట్టు కుమార్, దేగల వెంకటమ్మ, దాసరి భాస్కర్ రావు, బట్టు రవి కిషోర్, తుమ్మల వెంకటేశ్వరరావు, రాయపూడి లక్ష్మి, పల్లంటి విజయ, తుమ్మల విజయ పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
మంగళవారం 15, అక్టోబర్ 2024

# కొల్లి ఫౌండేషన్ సేవల రూపకల్పన



మొదటి పేజీ తరువాయి

వ్యవసాయంలో పుట్టి చదువుల్లో అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రతి ఒక్కరి అదరాభిమానాలు పొందుతూ అనుకొని ఆత్మబంధువై నిలిచింది. ప్రస్తుతం ఆమె కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అద్యక్షురాలుగా కల్పన ఆమె సాధించిన విజయాలు ఎన్నో మైలురాళ్లను దాటింది.

### ఆత్మ స్థైర్యమే ఆయుధంగా నడుస్తూ

గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదల కోసం ఆమె ఎప్పుడు ఆపన్న హస్థాన్ని అందిస్తునే ఉన్నారు. ఆ క్రమంలో ఆవకాశాలు అందకపోగా అవమానాలు ఎన్నో ఎదుర్కొన్న ఆమె ఆత్మ విశ్వాసలతో అడుగు ముందుకు వేస్తూ తనలోని ఆలోచనలను సమాజ మార్పు కోసం వేచిస్తూ ఆనాథలకు ఆభాగ్యులకు ఆత్మబంధువైంది. చిన్నప్పటి నుంచి నాయకత్వ లక్షణాలను పునికి పుచ్చుకుని బాల్య విద్యాభ్యాసంలో ది లీడర్‌గా పేరుగాంచింది. ఆమె చదువుకున్న పాఠశాలల్లో విద్యార్ధులకు ఎదరైన కష్టాలను ప్రశ్నించే తత్వంగా



ఎదిగిన ఆమె సేవల్లో రాజీపడని సివంగీగా నిలిచింది. తన భర్త కుటుంబం అందిస్తున్న సంపూర్ణ సహకారంతో ఆమె అడుగులు సమాజ శ్రేయస్సు కోసమే కలిగింది. కొన్ని సందర్భాల్లో పడిన అవమానాలను తనలోని అలోచనలు కార్యరూపంగా మలుచుకొని వాటన్నింటికి సాధించేంత వరకు అలుపేరుగని పోరాటం చేయడమే ఆమె నైజం. ఎక్కడమ్మ నువ్వులేనిది ఎమిటి నువ్వు సాధించలేదని అనే నినాదాన్ని వంట పుచ్చుకొని పల్లె జనం యోగ క్షేమాల కోసం పరితపించిన కల్పన వారి పాలిటా కల్పతరువైనిలిచింది.

### ఫౌండేషన్ స్థాపించిన తర్వాత సాధించిన విజయాలేన్నో..

సమాజం మనకేమిచ్చింది అనే బదులు సమాజానికి మనమేమి చేస్తున్నాము అనే సందేహం ప్రతి ఒక్కరులో పుట్టుకోస్తే సమాజాభివృద్ధి సాధించడం పేద్ద కష్టమేమికాదని ఆమె సేవలే నిరూపించాయి. భర్త ఇంటిపేరునే ఫౌండేషన్‌గా మలిచి వ్యవస్థాప అద్యక్షురాలిగా కొల్లి ఫౌండేషన్ పేరును స్వార్ధకం చేసి సేవలను సమాజానికి విస్థరింప జేసింది. ఆమెలోని ఆలోచన పరిజ్ఞానం సాధించాలనే దృఢ సంకల్పం, సాయం చేసే మనస్థత్వం వంటి లక్షణాలతో కొల్లి ఫౌండేషన్ సేవలు గిరిజన ప్రాంతాలకు విస్త్రరింప చేశారంటే అతిశయోక్తి కాదు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేస్తూ తాను పుట్టిన జిల్లాకు ఎదోఒకటి చేయాలని తపిస్తూ కంకణ బద్దురాలై కఠోరదీక్షతో చేపట్టిన కొన్ని పనులు ఎందరికోసాయం అందాయి. చదువుకుంటే తలరాతలను మార్చుకోవచ్చుని పదే పదే చేబుతున్న ఆమె మాటల్లో ఆమె చేసిన పన్నుల్లో సాక్ష్యంగా నిలిచాయి. నిత్యం 40కి.మీటర్లు ప్రయాణం చేస్తూ చిన్నపాటి ఉద్యోగం కోసం నాలుగు బస్సులు ఎక్కిదిగుతూ తాను కష్టపడుతునే అందరికి సాయాపడాలి అనే గుణాన్ని అలవచ్చుకొని ఆమె ఎన్నో పాఠశాలల రూపు రేఖలను మారుస్తూ విద్యార్ధుల స్థితి గతులను తెసుకుంటూ



చదువుకు అవసరమైన సామాగ్రిని సమకూరుస్తూ కొల్లి ఫౌండేషన్ కల్పన చౌదరి అంటేనే ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆడబిడ్డగా పేరుగాంచింది. భద్రాద్రి జిల్లాలో వెనువకబడి ఎన్నో గిరిజన ప్రాంతాలలో ఫౌండేషన్ సేవలను విస్తరింప జేసి మహిళలో దాగిన ప్రతిభను వెలికితీస్తూ ఆడపిల్లల కోసం మౌళిక వసతులు కల్పిస్తూ ఆడ పిల్లల చదువు ఆవనికే వెలుగు అంటూ ఆడ పిల్లల విద్యను ప్రోత్సహిస్తూంది. ఆర్థిక వెనుకబడిన విద్యార్ధుల కోసం పరితపించే ఆమె ఎన్నో సహయ సహకారాలు అందిస్తూ ఫౌండేషన్ ద్వారా లక్షాలాధిరూపాయలను ఖర్చు పెట్టారు. అత్తమామలు సుజాత భాస్కర్ భర్త గోపి రాంచందన్‌చౌదరి ఇచ్చిన సహకారంతో ఫౌండేషన్ ద్వారా మహిళ సాధికారిక సాధనే లక్ష్యంగా సాగుతున్న ఆమె పయనం సంపూర్ణ విజయం సాధించాలని ప్రతి ఒక్కరు ఆమెకు తోడుగా నిడగా నిలవాలని కోరుకుంటున్నారు మేధావులు.

# వరంగల్‌లో సభ్యత్వ రివ్యూ మీటింగ్

### పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షులు కేవి రంగాకిరణ్




**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** ఉమ్మడి ఖమ్మం -వరంగల్ జిల్లాల సభ్యత్వ నమోదు -2024 కు సంబంధించి వరంగల్ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో సమావేశం సోమవారం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు కే వి రంగాకిరణ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నియోజకవర్గ కన్వీనర్లు కుంజా ధర్మ (భద్రాచలం),పానిశెట్టి వెంకటేశ్వర్లు (కొత్తగూడెం),పోడియం బాలరాజు (పినపాక ),గొట్టిపోళ్ల శ్రీనివాస్ (అశ్వారావుపేట) పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతు పూర్తి సమస్యాత్మకమైన అడవి ప్రాంతం అయిన కొత్తగూడెం జిల్లా లో సభ్యత్వాలు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకొని ప్రశంసించారు. పార్టీ లోని ప్రతి నాయకుడు తప్పనిసరిగా వారి వారి పోలింగ్ బూత్ లో 200 సభ్యత్వాలు చెయ్యాలని కోరారు. అనంతరం జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఎన్నికల్లో ఇంచార్జ్ గా వ్యవహరించి అత్యధికంగా సీట్లు ఓట్లు సాధించడానికి ఎనలేని కృషి చేసిన కిషన్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు.

### మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి : ఎమ్మెల్యే పాయం



**మణుగూరు సూర్య (మేజర్ న్యూస్)–** రెవిన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, అనంతరం నియోజకవర్గంలో అన్ని శాఖల అధికారులతో రివ్యూ మీటింగ్ లో పాల్గొంటారని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ పర్యటనలో అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు ,యువజననాయకులు, మహిళా నాయకులు, ఐఎన్ టియూసి నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు, మిత్రపక్ష నాయకులు కార్యకర్తలు,పొంగులేటి శ్రీనన్న అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు.

### ఐద్వా రాష్ట 4వ మహాసభలను జయప్రదం చేయండి



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) –** ఈనెల 21,22,23న కొత్తగూడెంలో జరిగే రాష్ట్ర ఐద్వా 4వ మహిళా మహాసభలను విజయవంతం చేయాలని బూర్గంపాడు ఐద్వా మహిళా సంఘం కార్యదర్శి పాపినేని సరోజన పిలుపునిచ్చారు. సోమవారం సుందరయ్య నగరంలో ఇంటింటికి ప్రచార మహాసభ కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బహిరంగ సభకు మహిళలు పెద్ద ఎత్తున కదిలి రావాలన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలని అమలు చేయాలని మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు దేశంలో తీవ్రంగా పెరిగిపోతున్నాయన్నారు. ఈబహిరంగ సభకు సిపిఎం పార్టీ పోలిటి బ్యూరో సభ్యులు బృందా కారత్ పాల్గొంటున్నారని తెలిపారు. మహాసభలను విజయవంతం చేసేందుకు వేల సంఖ్యలో మహిళలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కౌవులూరి నాగమణి, నూర్జాన్ ,సుజాత శ్రీదేవి, కుమారి, వెంకటరమణ, లలిత తదితరులు పాల్గొన్నారు.

### ఐటిడిఏ విద్యుత్ శాఖ సహాయ ప్రాజెక్టు అధికారిగా టి వేణు



**భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్)–** భద్రాచలం ఐటీడీఏ కార్యాలయం విద్యుత్ శాఖ విభాగంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి (పవర్)గా టి వేణు బాధ్యతలు స్వీకరించారు. గతంలో భద్రాచలంలో విద్యుత్ శాఖ సబ్ స్టేషన్ లో ఏడిఈ ఆపరేషన్లో విధులు నిర్వహిస్తూ విద్యుత్ శాఖ సిఎండి వరుణ్ రెడ్డి ఐఏఎస్ వరంగల్ వారి ఉత్తర్వుల ద్వారా ఏపిఓ పవర్ గా విధులలో చేరి బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్ విద్యుత్ విభాగం ఏ ఈ మునీర్ పాషా, చలపతి, సుమన్ తదితరులు అభినందనలు తెలిపారు.

### డిటిఆర్ఓఎఫ్ఆర్ ఎఫ్ఎసిగా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీనారాయణ



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో అటవీ హక్కు చట్టం విభాగంలో డిటిఆర్ఓ ఎఫ్ఆర్ (ఎఫ్ ఏ సి) గా ఎం. లక్ష్మీనారాయణ బాధ్యతలు స్వీకరించారు. కొత్తగూడెంలోని తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ సహాయకులు (ఎలక్షన్) విభాగంలో విధులు నిర్వహిస్తూ, కొత్తగూడెం తాసిల్దార్ వారి ఉత్తర్వుల ద్వారా డిటిఆర్ఓ ఎఫ్ఆర్ గా విధులలో చేరి బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ఓఎఫ్ఆర్ విభాగంలోని సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

### కేటిసిలోని ఎల్ఏఎస్. ఎన్ఓబి కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టాలి

**కార్మిక ప్రజా సంఘాల జేపీసీ డిమాండ్.**




**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** కేటిసి లోని ఏలిఎఎస్ఎన్ఓబి కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టాలని జిల్లా రాజకీయ కార్మిక ప్రజాసంఘాల జేఏసీ డిమాండ్ చేస్తుందని జేఏసీ నేతలు లక్కినేని సురేంద్రరావు, భూక్యాదల్ సింగ్ నాయక్, డి. ప్రసాద్,ధర్మపురి వీర బ్రహ్మాచారి, మాలోత్ శివనాయక్, బొమ్మల వరప్రసాద్, భూక్య హర్ష డిమాండ్ చేశారు. సోమవారం జేఏసీ ఆధ్వర్యంలో ఇల్లెందు పర్సనల్ మేనేజర్ కోయగూడెం ఓపెన్కాస్ట్ పి. ఓ. కు,ఇల్లందు డిఎస్పి కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించలేని ఎల్ ఎస్ ఎన్ కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టి నూతన టెండర్ను పిలవాలని కోరారు .ఎల్ఎస్ఎన్ కంపెనీ కార్మికుల జీవితాలతో ఆడుకుంటుందని వారిని మానసిక వేదనకు గురి చేస్తుందని కార్మికులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని అన్నారు .ఈ కంపెనీ కార్మికుల ఎడల నియంతల వ్యవహరిస్తు వారి చిత్తము వచ్చినట్లుగా వ్యవహరిస్తు సరే సరే అంటూ ప్రశ్నించిన ప్రతీ కార్మికుని వేధించి ఉద్యోగం నుండి తొలగిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికుల వేతనము నుండి ఈపీఎఫ్ పేరుతో కట్ చేసి వారి ఈపీఎఫ్ ఖాతాలో జమ చేయకుండా ఆరు నెలల నుండి సాత్సారం చేస్తుందని, ఆరు నెలల ఈపీఎఫ్ డబ్బులకు వడ్డీతో సహా చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అనేక రకాల సమస్యల చిట్టాగా ఎల్ ఎస్ ఎన్ కంపెనీ ఉందని వాటి సమస్యల పరిష్కారం కోసం అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు కల్తి వెంకటేశ్వర్లు, చీమల సత్యనారాయణ,డి. కృష్ణ,బి.ఈర్య, జరుపల సుందర్,కొక్కు సారంగపాణి, తోడేటి నాగేశ్వరరావు,ఎస్ కే యాకూబ్ షా వలి, పాయం వెంకటేశ్వర్లు,బి రామ్ సింగ్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతు సద్వినియోగం చేసుకోవాలి

**-మండల ప్రత్యేక అధికారి విజయ భాస్కర్ రెడ్డి**



**బోనకల్ సూర్య( మేజర్ న్యూస్):**
గ్రామాల్లో దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా లేబర్ డిప్యూటీ కమిషనర్ విజయ భాస్కర్ రెడ్డి రైతులను కోరారు. సోమవారం మండల కేంద్రమైన బోనకల్ లోని మార్కెటింగ్ యార్డ్ వద్ద ఐకేపీ ఆధ్వర్యంలో సన్నరకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన డిఆర్డిఏ డీఎం బానోతు దర్గయ్య, తహశీల్దార్ పున్నం చందర్, మండల వ్యవసాయ అధికారి విజయ భాస్కర్ రెడ్డి, ఎంపిడిఓ రవికుమార్, ఐకెపి ఏపిఎం పద్మలత లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తమ పంటను విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. దళారుల నుండి రైతుల నష్టపోకుండా ప్రభుత్వం మద్దతు ధరతో వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం సమకూర్చడం జరిగిందన్నారు. రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, రైతుల పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి వ్యాకరణం వెంకట శాస్త్రి, పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి, ఏఈఓ త్రివేణి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, కాంగ్రెస్ పార్టీ యువనేత నేత బీపీ నాయక్, మండల కాంగ్రెస్ నాయకులుబండి వెంకటేశ్వర్లు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరీదు శ్రీనివాసరావు, ఐకెపి సిబ్బంది, ఐకేపీ మహిళా సమాఖ్య సభ్యులు తెల్లాకుల రజిని, రేణుక, తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కల్పించాలి




**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
మండలంలోని అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కల్పించాలని సిపిఐ మండల సమితి కార్యదర్శి యంగల ఆనందరావు సోమవారం మండల ప్రజావాణి కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కదారు. విజయభాస్కర్ రెడ్డి వినతి పత్రం ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన పలు సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మండల కేంద్రంలో 30 ప్రాథమిక ఆసుపత్రి ఆసుపత్రి లేక రోగులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే 30 పడకల ఆసుపత్రిగా మార్చాలని, గ్రామాల్లో పశు రైతులకు పశువుల సంత లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని మండల కేంద్రంలో పశువుల సంతకం ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టనున్న ఇందిరమ్మ ఇళ్లలో అర్హులైన జర్నలిస్టులకు, తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యత కల్పించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని, మండల కేంద్రంలోని జగ్గయ్యపేట- వైరా ప్రధాన రహదారిపై ఉన్న ఆర్ఓబ బ్రిడ్జిపై రాత్రి వేళల్లో నిత్యం జరుగుతున్న ప్రమాదాలను అరికట్టేందుకు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని, బోనకల్, చిరునోముల గ్రామాలలో విద్యుత్ స్తంభాలు, వీధిలైట్లు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వాటిని ఏర్పాటు చేయాలని, బోనకల్ లోని సున్నా నరసింహారావు ఇంటి వద్ద నుండి గుగులోతు శ్రీను ఇంటి వరకు డ్రైనేజ్ మరమ్మతు పనులు చేపట్టాలని, మధిర డిపో నుండి బోనకల్ మీదుగా హైదరాబాద్ కు ఎక్స్ ప్రెస్ సర్వీసును పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని వినతిపత్రం ద్వారా కోరారు. మండల ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం అందించిన వారిలో సిపిఐ సహాయ కార్యదర్శి ఆకేన పవన్, తదితరులు ఉన్నారు.

# "రాయలకు"సంతాప సభ



**వైరా.సూర్యమేజర్ న్యూస్::-**
ఇటీవల మరణం. చెందిన సీనియర్ కార్యకర్త మాజీ తెలుగు యువత అధ్యక్షులు అయిన రాయల నారాయణరావు గుండెపోటుతో మరణించారు వారి దిన దిశ కర్మ సందర్భంగా సంతాప సభ జరుపుకోవడం జరిగినది.

ఈ సభ నడుపుకోవటం అయినప్పటికీ రాయల నారాయణరావు మరణం పార్టీకి తీరని లోటు వారి సేవలు పార్టీ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడిందని అని పార్టీ సీనియర్ నాయకులు మాజీ సొసైటీ అధ్యక్షులు తెలిపారు ఈ కార్యక్రమంలోని మండల పార్టీ అధ్యక్షులు కీలర్ సురేందర్ అధ్యక్షతన పట్టణ నాయకులు మరియు తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ప్రదీప్ రాయల్ నారాయణరావు గారి చిత్రపటానికి పూలమాలు అర్పించారు ఈ కార్యక్రమానికి మండల నాయకులు మోతుకూరి వెంకటేశ్వరావు మేదరమెట్ల పూర్ణచంద్ర సేవా రాణి కోడి దాసు శ్రీనివాసరావు దావులూరి దినేష్ శ్రీనివాసరావు మురళి కట్ట నరసింహారావు బండారు శ్రీనివాసరావు స్వామి అర్జున్ రావు గతిమళ్ళ శ్రీనివాసరావు కట్ట జనార్ధన్ సంక్రాంతి శ్రీనివాసరావు రామారావు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# మున్నేరు బాధితుడుకు ఆర్థిక సహాయం చేసిన పూర్వ విద్యార్థులు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
ఖమ్మం మున్నేరు బాధితుడు కు పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయం ను అందించి అండగా నిలిచారు. మండలం లోని రాజేశ్వరపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు చెందిన 1986-87 పదో తరగతి కి చెందిన పూర్వవిద్యార్థి జానీపాషా ఖమ్మం జలగం నగర్ లో నివాసం ఉంటున్నారు. ఇటీవల వచ్చిన వరదల కారణంగా సర్వం కోల్పోయాడు. విషయం తెలుసుకున్న ఆ నాటి పూర్వ విద్యార్థులు అంతా కలిసి రూ. 25.116 నగదు ను సోమవారం అందించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు అడపాల రామారావు, సత్యనారాయణరెడ్డి లు మాట్లాడారు.. దాదాపు 35 సంవత్సరాలు స్నేహం ను గుర్తుంచుకుని తాము ఈ చిన్న సహాయం చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వజ్జా కిషోర్. సత్యవతి. హైమావతి, కృష్ణమూర్తి,టి. నాగేశ్వరరావు,సలవాది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గామాత నిమజ్జనం




**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
దేవిశరన్నవరాత్రుల సందర్భంగా మధిర పట్టణం లడక బజారు నందు తొమ్మిది రోజుల పాటు రోజుకొక అవతారములో దుర్గాదేవి పూజలం దుకున్న విషయం విధితమే. యువతి యువకుల నృత్యాలతో మహిళలు మంగళ హారతులతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు విశేష పూజలందుకున్న దుర్గమ్మనువైభవంగా అలంకరించిన వాహనములో పురవీధుల గుండా భాజా భజంత్రీల నడుమ శోభాయానంగ ఆదివారం విజయవాడ కృష్ణా నదిలో ఘనంగా నిమజ్జనం చేశారు.

# ముదిగొండలో ఘనంగా బదిలీ వీడ్కోలు, స్వాగత సన్మాన కార్యక్రమం




**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:-**
సోమవారం విద్యుత్ శాఖ లో బదిలీల సందర్భంగా ముదిగొండ ఏడీఈగా పనిచేస్తున్న బి.భీంసింగ్ కి పెనుబల్లి ఏడీఈగా బదిలీ కావడం జరిగింది వారి స్థానంలో వైరా ఏడీఈగా పనిచేస్తున్న బి.రామకృష్ణారావు సోమవారం విద్యుత్ శాఖ ముదిగొండ ఏడీఈగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది మరియు పలువురు వచ్చి ఏడీఈని మర్యాద పూర్వకంగా కలిసి వారికి పూల బొకేలు ఇచ్చి వారిని శాలువాతో సత్కరించి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన ఏడీఈ రామకృష్ణారావు మాట్లాడుతూ ముదిగొండ మండల ప్రజలకు,రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ విద్యుత్ అంతరాయాలు,సమస్యలు లేకుండ చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ బీ భీంసింగ్,కిరణ్ చక్రవర్తి, ఏఈ మేకపోతుల శ్రీనివాస్, వి.నారాయణ, కే.రామారావు మరియు ఎస్.రామారావు, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హమాలీలకు దుస్తులు పంపిణీ




**వైరాసూర్యమేజర్ న్యూస్::-**
వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ రాయపూడి నారాయణరావు కుమారుడు రాయపూడి అయ్యప్ప పుట్టినరోజు సందర్భంగా వైరాలో పదిమంది హమాలీలకు దుస్తులు పంపిణీ చేశారు అనంతరం అధ్యక్షులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి లయన్ మెంబర్ పెళ్లిరోజు పుట్టినరోజు వేడుకల్లో భాగంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు అనంతరం కేక్ కటింగ్ చేసి అయ్యప్పకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు కార్యక్రమాల్లో ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వర రావు కోశాధికారి మరికంటి రాంగోపాల్ జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావు ఏపూరి రాజారావు కొల్లా రాంబాబు చెరుకూరు శ్రీనివాసరావు మిట్టపల్లి సత్యంబాబు రాయపూడి వెంకటేష్ కట్ల సురేష్ పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఓటర్ జాబితా రూపకల్పన ....

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**
**-5 నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు - పాలేరులో 2, సత్తుపల్లిలో 3**
**-ఓటర్ జాబితా సవరణ (ఎస్.ఎస్.ఆర్. - 2025), నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించే దిశగా ఓటరు జాబితా సవరణ-2025 ప్రక్రియను చేపట్టడం జరిగిందని, ఎలక్టోరల్ రోల్/ఎపిక్ లో వ్యత్యాసాల తొలగింపు, చేర్పులు, మార్పులతో పాటు, జాబితాలో ఓటర్ ల ఫోటోలు స్పష్టంగా ఉండే విధంగా, బోగస్ కార్డుల ఏరివేత, మృతుల పేర్లు తొలగించి పకడ్బందీగా తుది జాబితా రూపొందించుటకు సహకరించాలని అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అన్నారు.సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్.ఎస్.ఆర్. -2025, పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ, ఎలక్టోరల్ రోల్/ఎపిక్ లో వ్యత్యాసాల తొలగింపుపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ తర్వాత జిల్లాలో మొత్తం 5 నూతన పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఖమ్మం జిల్లాలో మొత్తం 5 అసెంబ్లీ నియోజక వర్గాలు, ఖమ్మం, పాలేరు, సత్తుపల్లి, మధిర, వైరా ఉన్నాయని తెలిపారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం 1500 కంటే ఎక్కువ ఓటర్లు ఉంటే నూతన పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాల్సి ఉంటుందని అన్నారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ తర్వాత ఖమ్మం, మధిర, వైరా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎటువంటి మార్పులు లేవని, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రెండు, సత్తుపల్లి అసెంబ్లీ నియోజక వర్గంలో 3 పోలింగ్ కేంద్రాలను నూతనంగా ఏర్పాటు చేశామని, అట్టి వివరాలను రాజకీయ పార్టీలకు తెలియజేసామని అన్నారు. పకడ్బందీగా ఓటర్ జాబితా రూపకల్పనపై రాజకీయ పార్టీల ప్రతినిధులు దృష్టి సారించాలని, అక్టోబర్ 29న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేయడం జరుగుతుందని, దీనిపై అభ్యంతరాలను, ఓటర్ నమోదు దరఖాస్తులను నవంబర్ 28 వరకు స్వీకరిస్తామని, డిసెంబర్ 24 వరకు అభ్యంతరాలను పరిష్కరించి, 2025 జనవరి 6న తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఓటర్ నమోదు, చేర్పులు, మార్పులపై ప్రజలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించేందుకు నవంబర్ 9, 10వ తేదీలలో ప్రత్యేక క్యాంపెయిన్ జరుగుతుందని, ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ స్థాయి అధికారి ఓటర్ జాబితాతో అందుబాటులో ఉంటారని, ప్రతి ఒక్కరు తమ ఓటును చెక్ చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి శ్రీనివాస్, భాజాపా పార్టీ ప్రతినిధి వి.రాజేష్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్, భారాస పార్టీ ప్రతినిధులు కే. ఫ్రాన్సిస్, సి.పి.ఐ(ఎం) పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ ఎలెక్షన్ విభాగ డి.టి. అన్సారి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి .....

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**
**-ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు, బయో మెట్రిక్ అటెండెన్స్, వివిధ అంశాలపై సమీక్ష**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ ప్రజల దరఖాస్తులను స్వీకరించారు.టేకులపల్లి ప్రాంతానికి చెందిన శారద తనకు కుట్టు మిషన్ శిక్షణ ఇన్స్టక్టర్ గా నియమించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవకాశం మేరకు పరిశీలించాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఖమ్మం నగరానికి చెందిన పి. దేవీ కరుణ తనకు సొంత ఇంటి జాగా లేదని, ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఐ విభాగానికి రాస్తూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. సత్తుపల్లి మండలం కాకర్లపల్లి రెవెన్యూ గ్రామ వాసి జొన్నలగడ్డ రాములు తన తల్లి పేరుపై ఉన్న పట్టా మీద సర్వే నెంబర్ 10 గుంటల భూమిలో 2 గుంటలలో అమ్మవారి దేవాలయం నిర్మాణం చేయగా, మిగిలిన భూమి ఆక్రమించి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు ప్రయత్నిస్తున్నందున తగు చర్యలు తీసుకోవాలని కొరుతూ దరఖాస్తు చేసుకోగా కల్లూరు రెవెన్యూ డివిజన్ అధికారి రాస్తూ చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా అధికారులతో పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు, బయో మెట్రిక్ అటెండెన్స్, వివిధ అంశాలపై అదనపు కలెక్టర్ సమీక్షించారు.జిల్లాలో అధికంగా పెండింగ్ ఉన్న ప్రజావాణి దరఖాస్తులను అదనపు కలెక్టర్ శాఖల వారీగా సమీక్షించి దరఖాస్తులను త్వరగా పరిష్కరించడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలో పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులపై మండల ప్రత్యేక అధికారులు శ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పని చేసే ప్రభుత్వ అధికారుల, సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్ పై అదనపు కలెక్టర్ సమీక్షించారు. బయో మెట్రిక్ అటెండెన్స్ తక్కువ నమోదు కావడం పట్ల అదనపు కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ సిబ్బంది రెగ్యులర్ గా బయో మెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేయాలని అన్నారు. ఫీల్డ్ స్టాఫ్ ప్రభుత్వ కార్యాలయాలకు నివేదికలు సమర్పించే సమయంలో కూడా తప్పనిసరిగా బయోమెట్రిక్ అటెండెన్స్ వేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి శాఖ అధికారి వారి పరిధిలోని సిబ్బంది అటెండెన్స్ రెగ్యులర్ గా మానిటర్ చేయాలని, పదవీ విరమణ పొందే వారికి కలెక్టరేట్ సమావేశం మందిరంలో సన్మానించడంతో పాటు రిటైర్మెంట్ రోజే బెనిఫిట్స్ అందే విధంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారని, దీనికి సంబంధించి జిల్లా అధికారులు తమ కార్యాలయ పరిధిలో రిటైర్ అయ్యే వారి వివరాలు నిర్దేశిత ఫార్మాట్ లో వెంటనే అందజేయాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సి.ఈ.ఓ. దీక్ష రైనా, డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అరుణ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల సూపరింటెండెంట్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# వరి పంటలను సందర్శించిన శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ శాఖ అధికారి



**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్ న్యూస్:-** ముదిగొండ మండలం లోని మదాపురం గ్రామంలో వరి పంటను సందర్శించిన నా కృషి విజ్ఞాన కేంద్రం వైరా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కే. రవికుమార్, శాస్త్రవేత్త పి ఎస్ ఎమ్ ఫనీశ్రీ మరియు ముదిగొండ మండల వ్యవసాయ అధికారి సరిత రైతులకు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి చాలా పొలాల్లో బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఆశిస్తున్నట్లు గమనించడం జరిగింది. ఈ తెగులు లక్షణాలు గమనించిన వెంటనే పైపాటుగా నత్రజని ఎరువును వేయడం తాత్కాలికంగా నిలిపివేయాలి. ఈ తెగులు పూర్తిగా నివారించడానికి ఎలాంటి మందులు లేవు అని రైతులు గమనించాలి. ఈ తెగులు లక్షణాలు తొలిదశలో గమనించినట్లైతే కొంతవరకు వ్యాప్తిని నివారించడానికి ప్లాంటమైసిన్ లేదా పోషమైసిన్ 0.2 గ్రా లేదా అగ్రీమైసిన్ 0.4 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. అలాగే వరి పంట పూతదశలో ఉన్నప్పుడు కాపర్ శిలీంధ్రనాశినులను పిచికారి చేయరాదు. ముఖ్యంగా ఈ తెగులు సమగ్ర యాజమాన్య చర్యలలో భాగంగా అఖరి దఫాగా పొటాష్ ఎరువును (15-20 కిలోలు/ ఎకరానికి) వర్షాలు తగ్గిన తర్వాత వేయాలి. తాత్కాలికంగా నత్రజని సంబంధిత ఏరువులను వేయడం ఆపాలి. పొలంలో పాత నీరు తీసి కొత్తనీరు పెట్టడం చేపట్టాలి. అలాగే వరిలో సుడిదోమ ఆశిస్తున్నట్లు గమనించడం జరిగింది. విస్తారంగా వర్షాలు కురిసి మరియు గాలిలో అధిక తేమ శాతం, ఉక్కపోత వాతావరణం ఉండటం లాంటి పరిస్థితులలో సుడిదోమ ఉదృతిని గమనించడం జరిగింది. చివరి దఫా నత్రజని ఎరువులు వేసే రైతులు సుడిదోమ ఉధృతిని బట్టి నత్రజనిని 20-25 కిలోలు మించి వేయరాదు. దోమ ఉధృతిని బట్టి పొలాన్ని అడపా దడపా అరగట్టాలి. ఈ పురుగు పిల్ల దశలో (తెల్లని దోమలు మొక్కల మొదళ్ళ వద్ద) గమనిస్తే బ్యుప్రోఫెజిన్ 1.6 మి.లీ. లేదా ఎసిఫేట్ ం ఇమిడాక్లోప్రిడ్ మిశ్రమ మందు 1.5గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పిల్ల మరియు పెద్ద పురుగులు కలిపి దుబ్బుకి 20-25 దోమలు ఉన్న దశలో డైనోటెఫ్యూరాన్ 0.4గ్రా లేదా పైమెట్రోజైన్ 0.6గ్రా. లేదా ట్రైఫ్లూమెజోఫైరిమ్ 0.485 మి.లీ. లేదా ఎథిప్రోల్ ం ఇమిడాక్లోప్రిడ్ 0.25 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పొలంలో నీటిని తగ్గించి పాయలు తీసి మొక్కల మొదళ్ళు తడిచేలా పిచికారి చేస్తే దోమ ఉధృతి బాగా తగ్గుతుందని రైతులకు వివరించారు.

## అక్టోబర్ 19 లోపు వైద్య కళాశాలలో ఖాళీ పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలి....

### –వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఎస్. రాజేశ్వర్ రావు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్, ఇతర పోస్టులకు తాత్కాలిక ప్రాతిపదికన పనిచేయుటకు అర్హత గలవారు అక్టోబర్ 19 లోపు దరఖాస్తు చేసుకోవాలని వైద్య కళాశాల ప్రిన్సిపల్ రాజేశ్వర్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5 అసిస్టెంట్ ప్రొఫెసర్ లు (రేడియో డయాగ్నొసిస్, ఫార్మకాలజి, కమ్యూనిటీ మెడిసిన్, ఎమర్జెన్సీ మెడిసిన్, రెస్పిరేటరీ మెడిసిన్), ఐసియూ సేవలు అందించగల 5 సిఏఎస్ స్పెషలిస్ట్ (అనేస్థిషియా, 2 జనరల్ మెడిసిన్, 2 పల్మనరీ మెడిసిన్) పోస్టులను కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేయుటకు నిర్ణయించామని అన్నారు. అర్హులైన అభ్యర్థులు అక్టోబర్ 15 నుంచి అక్టోబర్ 19 సాయంత్రం 5 గంటల లోపు ఆన్ లైన్/ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, అక్టోబర్ 21న ఇంటర్వ్యూ ద్వారా పోస్టులలో నియమించడం జరుగుతుందని, విద్యార్హతలు, నియమ నిబంధనలు ఖమ్మం జిల్లా వెబ్ సైట్ https://khammam.telangana.gov.in లేదా ప్రభుత్వ వైద్య కళాశాల వెబ్సైట్ https://gmckhammam.org నందు సంప్రదించాలని ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన: కస్తాల సత్యనారాయణ



**వైరాసూర్యమేజర్ న్యూస్:–**

వైరామండలంలోని గన్నవరం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొను గోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగినది ఖరీఫ్ 2024–2025ను ప్రభుత్వం కనీస మద్దతు ధర ఏ గ్రేడ్ కు కింటాకు 2320 ఆఫ్ గ్రేడింగ్ క్వింటాలకు 2300 దొడ్డ రకం ఈ కొనుగోలు కేంద్రాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ గా ఈ డి కష్టాల సత్యనారాయణ ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని మరియు దానిని ఆరబెట్టుకొని మంచి గ్రేడ్ వచ్చే విధంగా చూసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసరావు అగ్రికల్చర్ ఎంపీడీవో జోష్ణ ఐకెపి శ్యామ్ కుమార్ వైరా సొసైటీ డైరెక్టర్ మన్నం వెంకట కోటిరెడ్డి బండి వెంకట్ ఈశ్వర్లు. కొణతాలపల్లి నాగేశ్వరావు కృష్ణ రంగిశెట్టి కృష్ణ ఏడుకొండలు ఐకెపి కొనుగోలు కమిటీ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని 15 గొర్రెలు మృతి

**కూసుమంచి అక్టోబర్ 13 న్యూస్**



కంటికి రెప్పలా గొర్రెల మంద ను కాపాడుకొంటూ వలసవెళ్లిన కాపారులు తిరి గి నాయకన్ గూడెం గ్రా మానికి చేరుకొనే తరు ణంలో కారు ఆ మం దపైకి దూసు కెళ్లింది. దీంతో 15 గొర్రెలు మరణించాయి. ఈ సంఘటన ఆదివారం రాత్రి 7 గంటల సమయంలో నాయకన్ గూడెం టోల్గేట్ సమీపంలోని జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. నాయకన్ గూడెం గూడెం గ్రామానికి చెందిన కాంచాని వెంకయ్య తమ గొర్రెల మందలతో అటవి ప్రాంతానికి వెళ్లి మేపుకొని తిరిగి స్వగ్రామానికి చేరుకుంటుండగా ఈ ప్రమాదం జరిగింది. కూసుమంచి ఎస్ఐ అక్కడికి చేరుకొని కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు.....

**–రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**–పెండింగ్ అంగన్వాడీ భవనాలను పూర్తి చేయాలి**

**–రఘునాథపాలెం మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

గ్రామాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు రఘునాథపాలెం మండలంలో పలు గ్రామాలలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రఘునాథపాలెం మండలంలో మంత్రి పర్యటించి ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులు అంచనా విలువ రూ. 17.50 లక్షలతో రజబ్ అలీ నగర్ లో చేపట్టిన అంతర్గత (6) సి.సి. రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు, రూ. 30 లక్షలతో ఎన్.వి. బంజరలో చేపట్టిన (7) సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు, రూ. 87 లక్షలతో పంగిడిలో చేపట్టిన (22) సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, డ్రైన్, రోడ్డు నిర్మాణ సమయంలో లెవల్స్ సరిగ్గా మెయింటైన్ చేయాలని లేని పక్షంలో మరిన్ని ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంటుందని మంత్రి అధికారులకు సూచించారు. గుడిసెలు, రేకుల షెడ్ల లలో ఉంటున్న వారి వివరాలు అందజేస్తే వారికి అర్హత మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. రఘునాథ పాలెం మండలంలో పోడు పట్టాలు జారీ చేసిన గిరిజన రైతులు వారి పొలాల్లో వేసుకున్న బోర్లకు విద్యుత్తు కనెక్షన్ అందజేసేందుకు అవసరమైన అనుమతులు వెంటనే జారీ చేయాలని మంత్రి గిరిజన శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. సర్వే జరిగి మిగిలి ఉన్న పోడు భూముల పంపిణీకి చర్యలు తీసుకోవాలని మంత్రి గిరిజన అభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో చరవాణిలో ఆదేశించారు. రఘునాథపాలెం మండలంలో పెండింగ్ లో ఉన్న అంగన్వాడీ భవనాల నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని, అవసరమైన నిధులను ప్రత్యేకంగా అందజేయడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. 2 లక్షలకు పైగా ఉన్న రుణాలకు ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటిస్తుందని, దాని ప్రకారం లబ్ధిదారులు 2 లక్షల పైన ఉన్న రుణాలు చెల్లిస్తే ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ సొమ్ము విడుదల చేస్తుందని అన్నారు. ఎన్.వి. బంజార గ్రామంలో ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాలు ఉన్న పొలాల్లో వేసిన బోర్లకు విద్యుత్ కనెక్షన్లు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామంలో అవసరమైన అదనపు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని మంత్రి విద్యుత్ శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, పంచాయతీ రాజ్ డి.ఈ. యు.మహేష్ బాబు, ఏ.ఈ.– జే. చిరంజీవి,ప్రజాప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–**

తిరుమలాయపాలెం మండలం లోని జల్లేపల్లి మరి యు జూపెడ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రా లను ప్రారంభించిన ప్రభుత్వ అధికారులు జల్లేపల్లిలో పిఏసి ఎస్ తిరుమలాయపాలెం ఏజెన్సీ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని జూపెడలో ఐకెపి ద్వారా కొనుగోలు చేయడం జరుగు తుందని ఇట్టి కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎన్ సీతారామరెడ్డి మండల తహసిల్దార్ పి వి రామకృష్ణ ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ ఎంఈఓ సత్యనారాయణ ఏ ఈ ఓ లు ప్రదీప్ నవనీత ఐకెపి ఏపిఎం అలివేలుమంగా రైతులు పాల్గొనడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని మండల ధాన్యం కొనుగోలు స్పెషల్ ఆఫీసర్ సుమన్ చక్రవర్తి పర్యవేక్షించినారు ఇట్టి కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మాట్లాడుతూ రైతులు కనీసం మద్దతు ధర పొందాలంటే సన్న వడ్లకు ప్రభుత్వ మద్దతు ధర 2320 రూపాయలని దొడ్డువాడ్లకి కనీసం మద్దతు ధర 2300 అని నాణ్యత ప్రమాణాలు పాటించవలసి ఉంటుందని అన్నారు పి ఎ సి ఎస్ తిరుమలాయపాలెం చైర్మన్ చావా వేణుగోపాలకృష్ణ మాట్లా డుతూ ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగరాదని ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ధాన్యం కొనుగోలు చేయాలనివరి దాన్యంలో తేమశాతం 14% ఉండేటట్లు చూసుకోవాలని రైతులకు సూచించారు. రైతులు గమనించి దళారులను ఆశ్రయించి వారి చేతిలో మోసపోకుండా మీ యొక్క వరి ధాన్యాన్ని తేమశాతాన్ని తగ్గించి, వరి ధాన్యాన్ని శుభ్రపరచి ప్రభుత్వ కనీస మద్దతు ధరకు అమ్ముకోవాలని రైతులు ఈ అవకాశాన్ని రైతులు సాద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రైతులు కూడా ప్రమాణికాలు పాటించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఓ యువ రైతు కోట్ల కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఒక నెల ముందుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం ప్రభుత్వ యొక్క ముందు చూపుకు శుభ పరిణామం అని అన్నారు

## పొలాల్లో సంచరిస్తున్నది చిరుతపులే

**– పరిశోధనలో తేల్చిన ఫారెస్ట్ అధికారులు**

**– ప్రజలు అప్రమత్తం చేసిన ఎఫ్ఆర్వో ప్రసాదరావు**

**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) –**





జూలూరుపాడు, తల్లాడ మండలాల ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని సూరారం ఎర్రగుట్ట ప్రాంతం, ఏన్కూర్ మండలం మున్య తండా అటవీ ప్రాంతాల్లో చిరుతపులి సంచరి స్తుందని సూర్య దినపత్రికలో వచ్చిన కథనానికి జూలూరుపాడు ఫారెస్ట్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. అటవీ ప్రాంతం, పంట పొలాల్లో సంచరి స్తున్నది చిరుతపులి అని జంతువు కాలి ఆనవాళ్ళను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం జూలూరుపాడు ఫారెస్ట్ రేంజ్ అధికారి జి ప్రసాదరావు నిర్ధారించారు. ప్రసాదరావు వివరాలు తెలుపుతూ మూడు రోజుల క్రితం మున్యతండా కు చెందిన మాన్ సింగ్ అనే రైతు కు చెందిన కాపలా కుక్కను అటవీ జంతువులు చంపి లాక్కెళ్లినట్లు చెప్పారు. మరుసటి రోజు రైతు అటవీ కాలి ముద్ర ఆనవాళ్లను గుర్తించి తమకు సమాచారం ఇచ్చారని, కుక్కపై దాడి చేసి కళేబారాన్ని లాక్కెళ్లిన ప్రాంతాన్ని పరిశీలించమన్నారు. కాలి ఆనవాళ్లు చిరుతపులి గుర్తులు ఉన్నాయని అన్నారు. పంట పొలాల్లో చిరుత సంచరించిన ప్రాంతాన్ని తమ సిబ్బందితో కలసి పరిశీలించామ న్నారు. అటవీ ప్రాంతం జూలూరుపాడు, తల్లాడ రేంజ్ పరిధుల్లో ఉన్నందున తల్లాడ ఎఫ్ఆర్ఓ కు సమాచారం అందించి అప్రమత్తం చేశామన్నారు. సూరారం ఎర్రగుట్ట మున్యతండా పరిసర అటవీ ప్రాంత గ్రామాల్లో దండోరా వేయించి ప్రజలను అప్రమత్తం చేసినట్లు చెప్పారు. ప్రజలు అటవీ జంతువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, రాత్రి వేళల్లో అటవీ జంతువుల సంచారం ఎక్కువగా ఉంటుందని గమనిస్తూ ఉండాలన్నారు. పొలాల్లో కాపలా ఉండే రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అడవి జంతువులు కనబడితే ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# రేవంత్ సర్కార్ సారూ... కాస్త ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్ బిల్లు పాస్ చేయండి..

**-ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రైవేట్ డిగ్రీ & పీజీ కళాశాలలు నిరవధిక బంద్..**

**-డిగ్రీ విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్ధకమేనా..?**

**-ప్రభుత్వం బిల్లులు వేయక పాయె...చదువు అటకెక్కినట్టేనా..?**

**-ఇంటిగ్రేటెడ్ ప్రభుత్వ విద్యాసంస్థల ఏర్పాటుపై చూపిన శ్రద్ధ... పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ పైన కూడా చూపండి సారు అంటున్న ప్రైవేటు డిగ్రీ కళాశాల యాజమాన్యాలు..!**

**-ఉమ్మడి ఖమ్మం జిల్లాలో డిగ్రీ అండ్ పీజీ కళాశాలల బంద్ తో స్తంభించిన చదువులు..**

**సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 14..**










మార్పు రావాలి మార్పు కావాలి అనే నినాదంతో వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ అన్ని అంశాలలో ముందు వరుసలో నిలుస్తూ వాటి సంక్షేమ పథకాల అమల్లో రన్నింగ్ రేసుల దూసుకెళ్తూ.. ఇటు రైతుల, అటు ఇంటిగ్రేటెడ్ ప్రభుత్వ విద్యా సంస్థల ఏర్పాటు కోసం అహర్నిశలు కృషి చేస్తూ.. శభాష్ రేవంత్ సర్కార్ అనిపించుకుంటూ వస్తున్న మాట నిజమే.. గురిగింజ సామెత వలె కాస్త లోపం ఉన్నట్లుగానే మూడు సంవత్సరాలుగా డిగ్రీ కళాశాల ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ బిల్లులను విడుదల చేయక పోవడంతో ఆ కళాశాల యాజమాన్యాలు ఈనెల 14వ తేదీ నుంచి బందుకు పిలుపునివ్వడంతో విద్యార్థుల చదువుల భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారిందని పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. రేవంత్ సర్కార్ అన్ని సక్కగా చేసినట్లే పెండింగ్ బిల్లులు కాస్త విడుదల చేస్తే డిగ్రీ చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు బంగారు బాటలు అవుతాయి కదా అని విద్యావేత్తలు మేధావులు రేవంత్ రెడ్డి సర్కారుకు సూచన ప్రాయంగా సూచనలు ఇస్తున్నారని చెప్పక తప్పదు.. ఫీజు బకాయిలు రాకపోవడంతో గత్యంతరం లేకనే యాజమాన్యాలు ఈనిర్ణయాలు తీసుకున్నాయని చెప్పవచ్చు.. ఫీజు రీయింబర్స్ మెంట్ విడదల కాకపోవడంతో డిగ్రీ కళాశాలలు చాలావరకు మూతపడి, దూర ప్రాంత విద్యార్థుల చదువులు ప్రశ్నార్ధకంగా మారాయి.. గత ఏడాదిలో ప్రభుత్వం ఫీజు రియంబర్స్ మెంట్లు చెల్లిస్తున్నామని యాజమాన్యాలకు టోకెన్లు ఇచ్చి కూడా అవి అందక పోవడంతో కాలేజీల నిర్వహణకు గడ్డు పరిస్థితి ఏర్పడింది.. కళాశాల యాజమాన్యాల సమస్యలను యమ్మెల్యే లకు, జిల్లా మంత్రులకు, జిల్లా సంక్షేమశాఖ ఉన్నత అధికారులకు విన్నవించినా.. కూడా ఎండ మావులు అయినాయని కళాశాల యాజమాన్యం భావిస్తోంది..విశ్వ విద్యా లయాల అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళినా కూడా ప్రయోజనం లేదు. కళాశాలకు నడపాలంటే ఎదురవుతున్న సమస్యలను భరించలేక, గత్యంతరం లేని పరిస్తితులలో కళాశాలలున్నాయి. దీంతో చేసేదేమి లేక యాజమాన్యాలు నిరవధిక బంద్ కు దిగడంతో విద్యార్థుల విద్య కాస్త ఆగమ్యగోచరంగా మారిందని చెప్పవచ్చు.. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ముందుగానే విద్యార్థులకు, వారి తల్లిదండ్రలకు కళాశాల యాజమాన్యాల సమస్యలను వివరించి బంద్ కు దిగారనేది సమాచారం..విద్యార్థులకు పరీక్షా కాలం సమీపిస్తున్న వేల ప్రభుత్వం కళాశాల యాజమాన్యాలకు వేయాల్సిన రీయింబర్స్ మెంట్ బకాయిలు ప్రభుత్వం చెల్లిచకపోవడంపై ఇటు డిగ్రీ విద్యార్థుల, అటు కళాశాల యాజమాన్యాల ఆవేదనతో కూడిన ఆర్తనాదాలను పట్టించుకోవడం లేదని విమర్శలు తలెత్తుతున్నాయి..ఇప్పటికైనా రేవంత్ రెడ్డి సర్కారు కొలువుల కోసం సంసిద్ధమవుతున్న విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే విధంగా పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి పుణ్యం కట్టుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాల ప్రైవేటు కళాశాల యాజమాన్యాలు చేతులు జోడించి విజ్ఞప్తి చేస్తున్నాయి..

# మాధారంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..

**-వరి సన్నాలకు రూ.500 బోనస్**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి అక్టోబర్14)మండలం మాధారంలో ఐకేపీ ఆధ్వ ర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల ప్రత్యేక అధికారి నవీన్‌బాబు, తహసీల్దార్ సంపత్‌కుమార్, ఎంపీడీవో సురేందర్ లు సోమ వారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు ఆధ్యక్షతన జరిగిన సభలో స్పెషల్ ఆఫీసర్ నవీన్‌బాబు మాట్లాడుతూ రైతులు పండిరచిన ధాన్యం సన్నరకం రూ.2320 మద్దతు ధరతో పాటు అదనంగా బోనస్ అందించటానికి ప్రభుత్వం కొనుకేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ధాన్యం సన్న రకాలకు మాత్రమే బోనస్ రూ.500 ఉంటుందన్నారు.సింగరేణి మండలంలో 5 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.కేంద్రాలకు స్థలాల గుర్తింపు జరిగిందని ఈనెల చివరి నాటికి అన్ని కేంద్రాలను ప్రారంభించటం జరుగుతుంద న్నారు.ఎల్‌బీ రేషియో(బియ్యపు గింజ పొడువు వెడల్పు) ఆధారంగా సన్నరకాల నిర్ణయించటం జరుగుతుందన్నారు. ఎల్‌బీ రేషియో 2.5 కంటే ఎక్కువ ఉండలన్నారు .సన్నారకాల గుర్తింపుకు కోనుగోలు కేంద్రాలని ర్వాహకులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోని ప్రభుత్వం ఇస్తున్న బోనస్‌ను అందుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏవో బీ.అశోక్‌కుమార్,ఎంపీవో రవీంద్రప్రసాద్, ఏఈవో ప్రకాశం,సీసీ సొందు,సోసైటీ కార్యదర్శి బల్లు హన్మంతరావు, మాజీ సర్పంచ్ అజ్మీర నరేష్,రైతులు భాగం నాగేశ్వరరావు, కిలారి అప్పారావు,పాపినేని నాగేశ్వరరావు,మంకిన్ని చిన్నసైదయ్య, తుమ్మోజు రామమూర్తి,తన్నీరు సత్యనారాయణ,మంకిన్ని పెద్దసైదయ్య, సామినేని రామకోటయ్య, బర్మావత్ కోటి, కుర్ర శ్రీనివాస్,అజ్మీర శారద పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో వరి పంటలను సందర్శించిన

**-వ్యవసాయ శాస్త్రవేత్తలు,శాఖ అధికారులు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**





మండల పరిధిలోని చెన్నారం,రాజేశ్వరపురం గ్రామాల్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు,మండల వ్యవసాయ అధికారి వరి పంటలను సందర్శించి రైతులు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి నా కృషి విజ్ఞాన కేంద్రం వైరా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కే రవికుమార్,శాస్త్రవేత్త పి ఎస్ ఎం ఫని శ్రీ,మండల వ్యవసాయ అధికారి అరుణ కుమారి రైతులకు వివరించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ...కొన్ని పొలాల్లో బ్యాక్టీరియా ఎండకు తెగులు ఆశిస్తున్నట్టు గమనించడం జరిగిందని వెల్లడించారు. తెగులు లక్షణాలు గమనించిన వెంటనే నత్రజని ఎరువులు వేయడం తాత్కాలంగా మానవేయాలని వెల్లడించారు. వరిలో సుడిదోమ ఆశిస్తున్నట్లు గమనించడం జరిగిందని రైతులకు వివరించారు. దోమ ఉధృతిని బట్టి పొలాలని అడపా దడపా ఆరగట్టాలని చెప్పారు.పొలంలో నీటిని తగ్గించి పాయలు తీసి మొక్కలు మొదలు తడిచేలా పిచికారి చేస్తే దోమ ఉధృతి బాగా తగ్గుతుంది అని చెప్పారు. పొలాల పరిరక్షణలో వ్యవసాయ అధికారులతో పాటు రైతులు పాల్గొని పరిశీలించారు.

# ఆకు ఎండు తెగుళ్లపై అప్రమత్తంగా ఉండాలి...ఏ ఓ బాలాజీ



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

వరి పైర్లపై సోకె ఎండు తెగుళ్లు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి బాలాజీ అన్నారు. మండలంలోని పెద్దగోపతి రెవిన్యూ పరిధిలో ఉన్న వరి పంటను సోమవారం ఏవో పరిశీలించారు.అనతారం గ్రామంలో గల వరి పంటను కొంతమంది రైతులతో కలిసి వరి పొలం లో సోకిన బ్యాక్టీరియా వల్ల ఆకు ఎండు తెగుళ్లు రోగం వస్తుందని అది వ్యాప్తి చెందకుండా తగు చర్యలు తీసుకోవాలని పరిశీలించిన ఏవో రైతులకు పలు సూచనలు చేశారు.పగటి ఉష్ణోగ్రత 26 నుండి 22కు తగ్గినప్పుడు,పొలంలో మురిగి నీరు నిల్వవున్నప్పుడు తెగుళ్లు వస్తాయని నివారణ కొరకు 1ఎండు తెగుళ్లు ఉన్నప్పుడు యూరియా వేయకూడదు,2పాత నీరు తొలగించి కొత్తనీళ్లు పెట్టాలని,3పొట్ట దశలో ఉన్నప్పుడు 5 శాతం కన్నా ఎక్కువ ఉంటె యూరియా,పోటాష్ వేయకూడదు.4ఎండుతెగుళు సోకిన వెంటనే ఆగ్రో మైసిన్ లీటర్ కి %శీ%.4 గ్రాములు చొప్పున,ప్లాటో మైసిన్ లీటర్ కి 0.2 గ్రాములు చొప్పున కలిపి పిచికారీ చేయాలని సూచించారు.ఏ ఈ ఓ శ్రీనివాసరావు,రైతులు పాల్గొన్నారు.

# పరామర్శ



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 15 :**

సీనియర్ రాజకీయ నాయకులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఉబ్బన గోపాల స్వామి ని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ జడ్పీటీసీ సభ్యులు డాక్టర్ లక్కినేని రఘు ఆయన నివాస గృహం అంబేత్కర్ నగర్ లో సోమవారం గోపాల స్వామిని స్వయంగా కలుసుకొని పరామర్శించారు. పట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు ఉబ్బన గోపాలస్వామి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లో వైద్య చికిత్స పొందుతూ ఇటీవలే ఆరోగ్యం మెరుగుపడి తన నివాస గృహం కల్లూరు అంబేత్కర్ నగర్ కు చేరుకున్నారు ఇట్టి విషయాన్ని తెలుసుకున్న విషయాన్ని తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ జడ్పీ టీ సీ సభ్యులు డాక్టర్ లక్కినేని రఘు ఆయన నివాస గృహానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. గోపాలస్వామి ఆరోగ్య పరిస్థితులు గురించి క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు, త్వరలోనే పూర్తిగా కోలుకోవాలని ప్రజలకు చేరువై మరిన్ని సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు దామాల రాజు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ ఉబ్బన్న దేవదాసు, దామాల పెద్ద ముసలయ్య, ఉబ్బన కృష్ణ, ఉబ్బన రఘు పాల్గొన్నారు.

# హొటళ్లపై సివిల్ సప్లై అధికారులు దాడులు



**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) -**

టేకులపల్లి మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం పలు హోటళ్లపై సివిల్ సప్లై అధికారులు దాడులు నిర్వహించారు. హొటళ్లలో కమర్షియల్ గ్యాస్కు బదులు డొమెస్టిక్ గ్యాస్ వాడుతుండటంతో 19 సిలిండర్లను ఇల్లందు సివిల్ సప్లై డిప్యూటీ తాహసిల్దార్ ప్రభాకర్ దాడులు చేసి స్వాధీనపరుచుకున్నారు. ఆయా హొటల్ యజమానులపై 6 ఏ కేసు నమోదు చేస్తామని వివరించారు. స్వాధీన పరుచుకున్న డొమెస్టిక్ సిలిండర్లను ఇల్లందు సివిల్ సప్లై కార్యాలయానికి తరలిస్తున్నట్లు వెల్లడించారు.

# ఈ నెల 16న జరిగే ఛలో నిజామాబాద్‌ను జయప్రదం చేయండి

**- ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్ నల్లగట్ల వెంకన్న**



**పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) -**

ఈ నెల 16న ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే ఛలో నిజా మాబాద్‌ను జయప్రదం చేయాలని ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల జిల్లా కన్వీనర్ నల్లగట్ట వెంకన్న పిలుపునిచ్చారు. సోమవారం పాల్వంచలో ఎంఈఎఫ్ కార్యాలయంలో కో కన్వీనర్ వంగూరి రాంమూర్తి అధ్యక్షతన జరిగిన ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి అత్యవసర సమావేశంలో వెంకన్న పాల్గొని మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయకుండా సిఎం రేవంత్‌రెడ్డి మాదిగలను, ఉపకులాలను మోసం చేస్తున్న తీరుకు, అసెంబ్లీలో ఇచ్చిన మాటాలను అమలు చేయకుండా ఉన్న సిఎం సర్కార్‌కు బుద్ధి చెప్పేందుకు ఈ నెల 16 న సదస్సులో మంద కృష్ణ మాదిగ తీసుకోబోయే నిర్ణయానికి అధికసంఖ్యలో మాదిగలు తరలింావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి సొమయ్య, ఎంఎస్‌పి, ఎంఆర్‌పిఎస్ జిల్లా సీనియర్ నాయకులు చెంగల గురునాధం, ఇస్పంపల్లి కృష్ణ, నల్లగట్ల తిరుపతయ్య, గంగపురి శ్రీను, చింతల మోహన్‌రావు, కాకటిబాబు, మెంతెన ప్రభాకర్, పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ మహిళా చైర్మన్ భాగం నీరజాదేవి



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 14**

మండల పరిధిలోనే కొర్లగూడెం గ్రామంలో సోమవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటైన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసి మహిళా చైర్మన్ భాగం నీరజా దేవి ప్రారంభించారు ఈ సందర్భంగా నీరజాదేవి ప్రసంగిస్తూ వానకాల సీజన్లో పండించిన ధాన్యం కు గిట్టుబాటు ధర కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని నీరజాదేవి అన్నారు రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు రైతులు పండించిన పంటను ధాన్యం కేంద్రాలకు తరలించే విష యంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఆమె సూచించారు ఇప్పటికే మార్కెట్ కార్యాలయం నుంచి కేంద్రాలకు అవసరమైన నాణ్యత ప్రమాణాలు యంత్రాలను టార్బలిన్ పరదాలను అందించడం జరిగిందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సునీత తాహసిల్దార్ పులి సాంబశివుడు ఎంపీడీవో చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా శివకుమార్ నాయక్ మట్టా రామకృష్ణ పెద్ద బోయిన శ్రీనివాసరావు ఎస్.కె తూరాబ్ అలీ రైతులు బి లక్ష్మారెడ్డి ఎలమారెడ్డి వెంకటరెడ్డి మట్టా వెంకటేశ్వర్లు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను సత్వరమే అమలు చేయాలి

**- ఎఐకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమరం సత్యనారాయణ**

**పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) -**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను సత్వరమే అమలు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఎఐకెఎంఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి కొమరం సత్యనా రాయణ డిమాండ్ చేశారు. సోమవారం మండలపరిధిలోని శ్రీనివాస్ నగర్‌లో జిల్లా అధ్యక్షులు ఉప్పరపోయిన రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో సత్యనారాయణ మాట్లాడుతూ రైతాంగం పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు మద్దతు ధరలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఆరు గ్యారెంటీలని తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ దేశానికి రైతే వెన్నుముక, దేశానికి రారాజు,రైతు లేనిదే రాజ్యం లేదని, పాలకులు చెప్పేటటువంటి మాటలు ఏవైతే ఉన్నాయో, అవి ఎన్నికల ముందు వాళ్ల పబ్బం గడుపుకోవటం కోసం రైతులని వంచించి, దగా చేసి మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో మొండిచేయ్యి చూపెట్టి అధికారం చేపట్టాక, నేడు రైతులని కూలీలని ఆదమర్చి రైతుల పట్ల మొండిగా వ్యవహరిస్తూ, రైతు ఆత్మహత్యలకు పురుగుతున్నటువంటి పరిస్థితి నెలకొని ఉందన్నారు. ఇట్లాంటి



దయానియమైనటువంటి స్థితిలో రైతు కూలీలు తమ పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలని, తమ రెక్కల కష్టం దక్కాలని ఎఐకెఎంఎస్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలకవర్గాలు ఇచ్చినటువంటి హామీలు ఏవైతే ఉన్నాయో వాటిని అమలుకై, ఈ నెల 15 నుండి 27 వరకు మండల డివిజన్ కేంద్రాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని, ఈ నెల 28వ తారీఖున జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన ధర్నా కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించడం జరిగిందన్నారు. రైతు కూలీల తరఫున వారి హక్కులు ఏవైతే ఉన్నాయో వాటికోసం, రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించే ఈ ఆందోళన కార్యక్రమంలో అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# ఉపాధ్యాయుల అభినందన సభలో ప్రసంగిస్తున్న సత్తుపల్లి మహిళా శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి

**- నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ మెటీరియల్స్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే రాగమయి**

**- ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి, - అభినందన సభలో ఎమ్మెల్యే రాగమయి**

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 14 :**





నూతన ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి అన్నారు సోమవారం కల్లూరులో సత్తుపల్లి నియోజకవర్గ స్థాయిలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో నూతన ఉపాధ్యాయుల అభినందన సభ జరిగింది ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యారంగాన్ని పూర్తి స్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు ఆ క్రమంలోనే డీఎస్సీ ద్వారా 11.062 ఉపాధ్యాయ నియామకాల పదోన్నతులు వంటి అవకాశాలు కల్పించామని ఆమె తెలిపారు ఇంకాను సమీకృత పాఠశాలల ఏర్పాటు కూడా చేసిందన్నారు పాఠశాలలో అభివృద్ధికి కూడా పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం జరిగిందని ఆమె వివరించారు పాఠశాలల సమస్యల పరిష్కారంలో తమ వంతుగా కృషి చేస్తానని తెలిపారు టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి జీవీ నాగమల్లేశ్వరరావు పి నాగేశ్వరరావు లు ప్రసంగిస్తూ నూతన ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలని వారు కోరారు విద్యార్థుల నమోదు పెంపుదలకు తమ వంతుగా కృషి చేయాలని సూచించారు పేద పిల్లలకు గుణాత్మక విద్యను అందిస్తూ తల్లిదండ్రుల ఆధార అభిమానాలను చోరగోనాలని కోరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి నూతన ఉపాధ్యాయులందరికి సర్వీస్ మెటీరియల్స్ ను అందిస్తూ అభినందించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్రావు ఎంపీడీవో చంద్రశేఖర్ యుటిఎఫ్ నాయకులు ఎస్కే రంజాన్ వివి రామారావు రమేష్ వీరస్వామి రాయల నాగేశ్వరరావు విజయ కుమార్ చక్రవర్తి ప్రసాద్ ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి భుక్యా శివకుమార్ నాయక్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహబంధం.. ఎంత మధురం

**-జీళ్ళచెర్వు ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక**



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్..**మండలంలోని జీళ్ళచెర్వు ఉన్నత పాఠశాలలో2001-2002 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. స్నేహబంధం, ఎంత మధురమో, తరిగిపోదు. పూర్వ విద్యార్థులు ఓ చోట కలిసి పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. 24 ఏళ్ళ చదువుకున్న పూర్వ విద్యార్థులు అంతా ఒకచోట చేరి ఆత్మీయ పలకరింపులతో యోగక్షేమాలు తెలుసుకుంటూ ఆనందంగా గడిపారు. వారి వారి పిల్లలు కుటుంబ సభ్యులతో పూర్వ విద్యార్థుల హాజరవడంతో పాఠశాల ప్రాంణం అంతా పూర్వ విద్యార్థుల కుటుంబ సభ్యులతో నిండిపోయింది. వివిధ వృత్తులు, ఉద్యోగ వ్యాపారాల్లో స్థిరపడి వివిధ ప్రాంతాల్లో ఉన్న వారంతా ప్రస్తుత బిజీ షెడ్యూల్లో కూడా స్నేహబంధమే ముఖ్యమంటూ ఓచోట కలిసి ఉదయం నుంచి సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేద్దామంటూ తోటి విద్యార్థులకు ఉపయోగపడతా మంటూ తీర్మానాలు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులంతా తమ వయసుని సైతం పక్కనపెట్టి వినోద కార్యక్రమాల్లో పాల్గొన్న గీతాలాపన చేస్తూ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. మరొకసారి కలుద్దాం అంటూ ఒకరికొకరు ఆత్మీయ వీడుకోలు చెప్పుకున్నారు. ఆత్మీయ కలయికకు కృషిచేసిన భరత్, హరికృష్ణ, వీరబాబు, పాల్వ బద్దు, ఆంజనేయులు, సైదులు, స్రవంతి గౌతమి, తదితరులను తోటి విద్యార్థులు అభినందించారు.వాళ్లకు చదువు నేర్పిన గురువులు రాజయ్య,, సీతారాం, అనిత, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# కానిస్టేబుల్ సాగర్ మృతికి కారకులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి

### సేవాలాల్ సేన మండల అధ్యక్షులు వంకుడోతూ రమేష్



**ఇల్లందురూరల్, సూర్య(మేజర్ న్యూస్)–** కానిస్టేబుల్ భూక్యా సాగర్ మృతికి కారకులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సేవాలాల్ సేన మండల అధ్యక్షులు వంకుడోతూ రమేష్ డిమాండ్ చేసారం. సోమవారం సేవాలాల్ సేన ఇల్లందు మండల కార్యదర్శి రాంబాబు నాయక్ ఆధ్వర్యంలో జరిగిన సంఘం సమావేశంలో రమేష్ పవర్ నాయక్ మాట్లాడారు. భూక్యా సాగర్ నాయక్ బూర్గంపాడు పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న సమయంలో కొంతమంది పోలీస్ అధికారులు సాగర్ ను గంజాయి కేసులో ఇరికించారని, అవమానాల గురి చేశారని మనస్థాపానికి గురై పురుగుమందు సేవించి ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.అయన ఆత్మహత్యకు కారకులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్య కారకులపై ప్రభుత్వం వెంటనే పోలీసు, ఉన్నత అధికారులతో సమగ్ర విచారణ జరిపించి కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి సాగర్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు ప్రేమ్చంద్ నాయక్, జర్పుల మంగీలాల్ నాయక్, జర్పుల రామచంద్రనాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, బోరత్ రాంబాబు నాయక్, మండల మండల యువసేన అధ్యక్షులు కృష్ణా నాయక్, భూక్య నరేష్ నాయక్, రామా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నటీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు





**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్) –** కొత్తగూడెం పట్టణంలోని రైటర్ బస్తీ త్రిమాతా దేవాలయం, పాత కొత్తగూడెం అమ్మవారి దేవాలయంలో దసరా ఉత్సవాల సందర్భంగా ఆలయకమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అమ్మ వారిని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అమ్మ దయతో అందరు బాగుండాలన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు కరీం పాషా, బొబ్బల వెంకట్ యాదవ్, ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆనందంలోనే కాదు బాధల్లోనూ అండగా ఉంటాం....



**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)–** స్నేహితులంటే ఆనందంలోనే కాదు బాధల్లో కూడా అండగా ఉండాలని, ఏ కష్టం వచ్చినా బాల్య మిత్రులు అండగా ఉంటారని నిరూపించారు చర్ల మండల కేంద్రంలో 1998వ సంవత్సరం పదవ తరగతి చదివిన మిత్ర బృందం. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ఐతం రమేష్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అతడితో పాటు పదవ తరగతి వరకూ చదువుకున్న మిత్రులు రమేష్ పరిస్థితిని గమనించి తమ మిత్ర బృందం సహకారంతో వైద్య ఖర్చుల నిమిత్తం సోమవారం రూ 35వేలను రమేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి స్నేహాలు కలకాలం ఉండాలని, స్నేహితులకు ఏ ఆపద వచ్చినా తమ వంతుగా సహాయం చేస్తామని తెలిపారు. తమతో పాటు చదువుకున్న స్నేహితురాలి కుమార్తె మూత్రపిండ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా గత నెలలో ఆమెకు ఆపరేషన్ కోసం రూ 50 వేలు ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కవ్వాల రాము, బిట్రగుంట క్రాంతి కుమార్, చింతూరి వినోద్, తడికల రవికిషోర్, ఇనపకోళ్ళ సత్య రమణ తదితరులు పాల్గొన్నారు.

# దశదిన కర్మలకు హాజరైన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**అశ్వాపురం, సూర్య (మేజర్న్యూస్) –** మండలపరిధిలోని మొండికుంటలో ఇటీవల మరణించిన పులుసాని మహేష్ రెడ్డి దశదిన కర్మలకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య , మాజీ ఎంపీటీసీ కమటం నరేష్,కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి

### సీసీ రోడ్ డ్రైనేజీ నిర్మాణ పనులు పరిశీలించిన డిఇఓ సైదులు రెడ్డి



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని పంచాయతీరాజ్ డిఇఓ సైదులు రెడ్డి అన్నారు. సోమవారం చంద్రుగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న డ్రైనేజీ పనులను, చంద్రుగొండ విద్యుత్ ఉపకేంద్రంకు నూతనంగా పోస్తున్న సిసి రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పంచాయతీరాజ్ ద్వారా పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు ప్రభుత్వ నియమాల ప్రకారం పనులు చేపట్టాలన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు లోపిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ తన్నీరు శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఏఈ ఎంఎల్ నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాలోత్ బోజ్యా నాయక్, తుమ్మలపల్లి సురేష్, మెకానిక్ చారి, వేముల కోటి, లైన్మెన్లు సతీష్, చారి, తదితరులు పాల్గొన్నారు.

# అఫ్జల్ పఠాన్ గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని చాతకొండ పంచాయతీ డ్రైవర్స్ కాలనీలోని రిపోర్టర్ అఫ్జల్ పఠాన్ నూతన గృహప్రవేశం కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు.ఈ క్రమంలో పఠాన్ కుటుంబ సభ్యులను ఆత్మీయయంగా పలకరిస్తూ వారికి అల్లాహ్ కృపతో పాటుగా జగన్మాత ఆశీస్సులు కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కరీం పాషా, బొబ్బల వెంకట్ యాదవ్, ఆనంద్ అగర్వాల్, తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలి

### టీయూడబ్ల్యుజే (టీజేఎఫ్) సబ్ డివిజన్ అధ్యక్షులు మాచర్ల శ్రీనివాస్



**మణుగూరు, సూర్య(మేజర్ న్యూస్)–** పినపాక నియోజకవర్గం లోని వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని టీయూడబ్ల్యుజే (టీజేఎఫ్) మణుగూరు సబ్ డివిజన్ అధ్యక్షులు మాచర్ల శ్రీనివాస్ అన్నారు. ఎంతోమంది వర్కింగ్ జర్నలిస్టులు సొంత ఇల్లు లేక అద్దె ఇండ్లలో నివసిస్తున్నారని, జర్నలిస్టుల సొంత ఇంటి కల నెరవేరడం లేదన్నారు. జీతభత్యాలు లేకుండా ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సమాజంలో జరుగుతున్న మంచి, చెడులను వార్తల రూపంలో ప్రజలకు తెలియజేస్తూ జీవనం సాగిస్తున్న ఎంతోమంది జర్నలిస్టులకు తలదాచుకోవడానికి సొంత ఇల్లు లేకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించి ఇంటి స్థలాలు కేటాయించి మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఈ విషయంపై స్పందించి జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ ను అమలు చేయాలని కోరారు.

# శివాలయంలో అన్నదానం..





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్న్యూస్) –** మండల కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో సోమవారం అన్నదాన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు, మహాన్యాస రుద్రాభిషేకాలు, నాగ హారతి కార్యక్రమాలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని దోసపాటి రాంబాబు భాగ్యలక్ష్మి నాగేంద్రబాబు సౌమ్య దంపతులు ఏర్పాటు చేయగా శివాలయం పునర్నిర్మాణ ధర్మకర్త మారగాని శ్రీనివాసరావు, శ్రీ బాలాజీ ఆలయ పాలకమండలి మాజీ చైర్మన్ వనమా గాంధీ అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేశారు .ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ప్రతి సోమవారం అన్నదాన వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ కార్యక్రమంలో పాల్గొనదలచిన భక్తులు 9959108107 ను సంప్రదించి ముందుగా పేరు నమోదు చేసుకోవాలని తెలియజేశారు.

# అశ్వారావుపేట పట్టణంలో పోలీస్‌ల డాగ్‌స్క్వాడ్ తనిఖీలు






**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్‌న్యూస్)** – మండల కేంద్రం అశ్వారావుపేటలో పోలీస్‌లు డాగ్ స్క్వాడ్‌తో సోమవారం పట్టణంలో పలుచోట్ల ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. బస్టాండ్ పరిసర ప్రాంతాలతో పాటు కిరాణా దుకాణాలు, ఇతర అనుమానిత ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేశారు. ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్ తదితర నిషేధిత మాదక ద్రవ్యాల నివారణలో భాగంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు పోలీస్‌లు తెలిపారు. ఇదే క్రమంలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు తారస పడ్డా, నిషేధిత మాదక ద్రవ్యాలు ఎవరైనా వినియోగిస్తున్నా, విక్రయిస్తున్నా తమకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బందితో పాటు డాగ్ స్క్వాడ్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ నాయకపోడు సంఘం జిల్లా అధ్యక్షులుగా సోమిని శివ శంకర్ ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నిక

### జిల్లా కార్యదర్శిగా తాళ్ళ దుర్గయ్య





**అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్)** – ఆదివాసీ నాయకపోడు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా మండలంలోని వేదాంతపురం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ అయిన సోమిని శివశంకర్ ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలోని గిరిజనభవన్‌లో ఆదివాసీ నాయకపోడు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా నూతన కమిటీని ఆదివాసీ నాయకపోడు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించారు. కాగా అధ్యక్షులుగా సోమిని శివశంకర్ ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా తాళ్ళ దుర్గయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శివశంకర్ ప్రసాద్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో నాకు అప్పగించిన ఈ పదవికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానని, ఆదివాసీ నాయకపోడుల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ అధ్యక్షులు పసల బుచ్చయ్య, పూసి గోవర్ధన్, భోగి వీరాస్వామి, సంగం నాగేశ్వరరావు, మాజీ జిల్లా అధ్యక్షులు రావుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అప్పికట్ల సుధాకర్‌కు సాబీర్ పాషా నివాళి





సుధాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన సిపిఐ నాయకులు

**జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్)** – పాపకొల్లు గ్రామానికి చెందిన సిపిఐ నాయకులు అప్పికట్ల సుధాకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. సోమవారం పాపకొల్లులో దశదిన కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా పాల్గొని సుధాకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కొరకు సుధాకర్ శ్రమించాడని ఆయన అకాల మరణం బాధాకరమన్నారు. అనంతరం సుధాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి సిపిఐ పార్టీ వారికీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్, సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కె.నాగుల్‌మీరా, సుజాతనగర్ మండల కార్యదర్శి భూక్య దస్రు, జక్కుల రాములు, గణేష్, సిపిఐ మండల నాయకులు యల్లంకి మధు, యాస రోశయ్య, ఎస్కె.చాంద్‌పాషా, ఊడల సుధా, అప్పికట్ల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు బస్టాండ్‌లో ప్రయాణికుల ఇక్కట్లు




సరిపడ బస్సులు లేక పరుగులు పెడుతున్న ప్రయాణికులు





**ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్)** – దసరా పండుగ సీజన్ కావడంతో ఇల్లందు బస్టాండ్ లో ప్రయాణికుల రద్దీ విపరీతంగా పెరిగింది. బస్సు పాయింట్ మీదకు రాగానే సీట్ల కోసం ప్రయాణికులు పరుగులు పెడుతున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు సీట్లు దొరకక సీట్లు దొరకక ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడో దూర ప్రాంతాల నుంచి దసరా పండక్కి ఇల్లందు వచ్చి తిరిగి వెళ్లాలంటే ప్రయాణికులు ఇల్లందు బస్టాండులో పడే ఇబ్బందులు వర్ణనా తీర్ణంగా ఉన్నాయి. బస్సుల కోసం గంటల తరబడి వెయిట్ చేస్తున్న ప్రయాణికుల వ్యదను ఇల్లందు డిపో అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాబట్టి సంబంధిత అధికారులు తక్షణమే ప్రయాణికుల అవస్థలను అర్థం చేసుకొని సరిపడా బస్సులను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. కాగా బస్సుల విషయమై అధికారులను ప్రయాణికులు వెళ్లి అడిగితే నిర్లక్ష్య సమాధానాలు ఇస్తూ చులకనగా చూస్తున్నారని వాపోతున్నారు. దసరా పండుగ అంటేనే తెలంగాణలో ప్రత్యేకతను సంతరించుకుంటుందని, ఇలాంటి సమయంలో సరిపడా బస్సులు ఏర్పాటు చేస్తే ఆర్టీసీకి లాభాలే తప్ప నష్టాలు ఉండవని అంటున్నారు. ఇదిలా ఉండగా ఇల్లందు ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం మూలంగా ప్రైవేట్ వాహనాల యజమానులు తమ ఇష్టానుసారంగా ప్రయాణికుల దగ్గర నుండి అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని వాపోతున్నారు.

## ఇంటింటి సర్వేలో ముస్లిం మైనారిటీలను కూడా చేర్చాలి

### జీవో నంబర్ 18ను సవరించాలి

### మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)**– రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటి సర్వేలో భాగంగా చేపట్టనున్న సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వేలో ముస్లిం మైనార్టీ వర్గాలను కూడా చేర్చాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఎస్సీ, ఎస్టీల కన్న ముస్లిం మైనారిటీల స్థితిగతులు అధ్వాన్నంగా ఉన్నాయని గతంలో పలు సర్వేలు పేర్కొన్నడం జరిగిందనీ, ఈ సర్వేలన్నీ కేంద్రం లోని గత కాంగ్రెస్ హాయంలోనే ఏర్పాటు చేయబడినవే అన్నారు. కాని, రాష్ట్రం లో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి యస్సీ, యస్టీ, బీసీ లకు చేపడుతున్న ఇంటింటి సర్వే లో ముస్లిం మైనారిటీ లను కూడా జత చేసినట్లైతే ముస్లిం మైనారిటీ వర్గాల సామాజిక , ఆర్థిక, విద్యా పరిస్థితుల సమగ్ర నివేదిక ఆధారంగా ముస్లింల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పాటుపడే అవకాశం ఉంటుందని కావున, ఈ నెల 10వ తేదీన జారీ చేయబడ్డ ఇంటింటి సర్వే జీవో నంబర్ 18 ను సవరించి ఈ సర్వేలో ముస్లిం మైనారిటీ వర్గాలను కూడా జత చేయాలని కోరారు.

# రేషన్ దుకాణం కోసం వినతి పత్రం



**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)** – చర్ల మండల పరిధిలోని తిప్పాపురం గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాల ప్రజలకు ప్రభుత్వం సరఫరా చేసే రేషన్ బియ్యం, ఇతరత్రా సరుకులు అందించేందుకు నిర్దేశించిన చౌక ధరల దుకాణం ఆ పంచాయతీకి ఎటువంటి సంబంధం లేని పెద్ద మిడిసి లేరు గ్రామంలో నిర్వహించడం వల్ల రేషన్ దుకాణానికి వెళ్లాలంటే ప్రతినెలా ఆదివాసి ప్రజలు కిలోమీటర్ల కొద్ది నడవాల్సి వస్తుంది. తిప్పాపురం గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్రంపాడు, చెన్నాపురం, తిప్పాపురం గ్రామాల నుండి పెద్ద మెడిసి లేరు గ్రామంలో నిర్వహిస్తున్న రేషన్ షాపుకు రావాలంటే 15 కిలోమీటర్ల దూరం నడిచి రావాలి. ఈ బాధలు పడలేక గ్రామస్తులు అంతా కలసి సోమవారం చర్ల తహసిల్దార్ కు వినతి పత్రం అందించి తమ సమస్యను విన్నవించారు. తమ పంచాయతీకి కేటాయించిన రేషన్ షాపును ఆ పరిధిలోని గ్రామాలలోనే నిర్వహించాలని కోరారు. స్పందించిన తహసిల్దార్ ఉన్నతాధికారులకు విషయాన్ని తెలిపి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కారం కన్నారావు, కారం రామారావు, దబ్బా పెద్ద లక్ష్మయ్య, దబ్బా అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చిచ్చు పెట్టిన ఇందిరమ్మ ఇళ్ల కమిటీలు

### స్థిర కాంగ్రెస్ వర్సెస్ ఎమ్మెల్యే అనుచరులు



**కరకగూడెం, సూర్య (మేజర్‌న్యూస్)** – కరకగూడెం మండల కాంగ్రెస్ లో వర్గ పోరు రోజురోజుకు పెరుగుతుందని నాయకుల తీరు చూస్తే చెప్పవచ్చు. అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని రోజుల ముందు ప్రస్తుత ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేసి గెలిచాడు. అయితే ఆయనతోపాటు అనుచరులు కొందరు పార్టీలోకి వచ్చినప్పటి నుండి పాత నీరు కొత్త నీరు అన్నట్లుగా ఉంది. మొదటి నుండి పార్టీని నమ్ముకున్న కార్యకర్తలు అయోమయ స్థితిలో ఉన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీలు వేయాలని ఎమ్మెల్యే ఆదేశాలు ఇవ్వగా ఈ వర్గపోరు తారస్థాయికి చేరుకుంది. ఈ కమిటీలు మండల అధ్యక్షుడు, పార్టీ ముఖ్య కార్యకర్తలకు సమాచారం లేకుండా వారి పేర్లు కూడా కమిటీలో చేర్చకుండా ఎమ్మెల్యే అనుచరులు ఇష్టారితి కమిటీ చేస్తున్నారని అడిగిన కార్యకర్తలను హేళన చేస్తూ, దూషిస్తున్నారని పాత వర్గం వారు వాపోతున్నారు. మండలంలో పార్టీ కార్యక్రమాలు ఏమైనా ఎమ్మెల్యే అనుచరగణం చేసినట్లు ప్రకటించించు కుంటున్నారని కార్యకర్తలు గగ్గోలు పెడుతున్నారు.

# మోరంపూడి చిత్ర పటానికి నివాళులు అర్పించిన ఎంఎల్ఏ జారే



**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్)** –మండల పరిధిలోని శ్రీరాంపురం గ్రామంలో అనారోగ్యం తో మృతి చెందిన మాజీ సర్పంచ్ మోరంపూడి వెంకటేశ్వరరావు దశ దిన ఖర్మ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి స్థానిక శాసన సభ్యులు జారే ఆదినారాయణ పాల్గొని మోరంపూడి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దొడ్డా ప్రసాద్, గిరిజన సంస్థ డైరక్టర్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ సాయిబాబాకు సంతాపం తెలిపిన కొత్తగూడెం బార్ అసోసియేషన్ కొత్తగూడెం



**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) –** ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబా రిటైర్డ్ ప్రొఫెసర్ ఢిల్లీ యూనివర్సిటీలో గుండెపోటుతో మరణించినందున సోమవారం కొత్తగూడెం బార్ అసోసియేషన్ సంతాపం ప్రకటించింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం భార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఎండి.సాదిక్‌పాషా, సింగ్ ఉపేందర్, కటికం పుల్లయ్య, ఊటుకూరు పురుషోత్తమరావు మారపాక రమేష్ తదితరులు ఆయన సేవలను కొనియాడారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# నేడే... డీఎస్సీ అభ్యర్థుల కౌన్సిలింగ్

### జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎం వెంకటేశ్వర చారి



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) –** డీఎస్సీ 2024 లో ఎన్నికై, ఈ నెల 10వ తేదీన జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో రిపోర్టు చేసిన అభ్యర్థులందరికీ కౌన్సిలింగ్ ప్రక్రియ మంగళవారం జరగనున్నదని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వరచారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15వ తేదీ ఉదయం 10 గంటల నుండి అన్ని సబ్జెక్టుల అభ్యర్థులకు పాత కొత్తగూడెం మార్వాడి క్యాంపులో గల తెలంగాణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆనంద ఖని) నందు కౌన్సిలింగ్ జరిపి పాఠశాలలు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. కౌన్సిలింగ్ కు హాజరయ్యే అభ్యర్థులు వారి వెంట ఫోటోతో కూడిన వారి నియామక పత్రాన్ని తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. కౌన్సిలింగ్ ప్రక్రియ ర్యాంకుల ఆధారంగా మెరిట్ ప్రకారం జరుగుతుందని, ఖాళీల వివరాలు కౌన్సిలింగ్ హాల్ బయట ప్రదర్శింపబడతాయని కాబట్టి అభ్యర్థులు ఎటువంటి ఆందోళనకు గురికాకుండా కౌన్సిలింగ్కు హాజరు కావాలని సూచించారు.

## దొడ్డ వారి ఓనిల అలంకరణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం, తుళ్లూరి





**అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) –** తుళ్లూరి ఫంక్షన్ హాల్ నందు అశ్వాపురం మండలం మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత– వాసు మేనకోడలు దొడ్డ రమేష్ పావని కుమార్తె కార్తిక ఓనీల అలంకరణ వేడుకల్లో పాల్గొని చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించిన శాసనసభ్యులు పాయం,డి,సి,సి,బి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య. ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు , అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, మాజీ వైస్ ఎంపీపీ లు, జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు,సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మహిళ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు సుఖశాంతులతో జీవించాలని బాబాను కోరుకున్నాం



### బాబా ఆశీస్సులతో పంటలు సమృద్ధిగా పండుతాయి

### బిఆర్ఎస్ నేత రాఘవ దంపతులు

**పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) –** మండలంలోని పాత పాల్వంచలోని సద్గురు సాయిబాబా దేవాలయంలో బిఆర్ఎస్ నేత వనమా రాఘవేంద్రరావు– బేబీ సరోజినీ దంపతులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్‌గా కొనసాగుతున్న రాఘవేందర్ దంపతులు ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రాఘవేంద్రరావు మాట్లాడుతూ శ్రీ సద్గురు సాయి బాబా దయతో ప్రజలు సుఖశాంతులతో జీవించాలని బాబానుప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. బాబా దయతోనే ప్రతిఒక్కరిలో సుఖశాంతులను విరియాలనీ తన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్వాల సత్యనారాయణ, ధర్మకర్త ముత్యాల కోటేశ్వరరావు, మల్లెల నాగేంద్రరావు, పిల్లల శ్రీదేవి, ప్రభాకర్, వాసు, మల్ల గౌతం కాలనీ మహిళలు, బాబా భక్తులు, ఆలయ పూజారులు, తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు గుండా రాజు మృతి

### నివాళులర్పించిన బత్తిని రాజశేఖర్



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) –** మున్సిపాలిటీ పరిధిలోని రామవరం నాగయ్య గడ్డ సీనియర్ సిపిఐ పార్టీ నాయకులు గుండా రాజు మృతికి కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు బత్తిని రాజశేఖర్ ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9వ వార్డులో ఎన్నో సంవత్సరం నుంచి జీవనం సాగిస్తున్న గుండా రాజు మృతి చెందడం నాగయ్య గడ్డలో విషాద ఛాయలు అల్లుకున్నాయని, గుండా రాజు నీతికి, నిజాయితీకి, నిబద్ధతకు మారుపేరు తాను బ్రతికినంత కాలం సిపిఐ పార్టీ సిద్ధాంతాలను నమ్ముకుని సిపిఐ పార్టీ సీనియర్ల అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. పేదరికంలో పుట్టిన కానీ పార్టీ సిద్ధాంతాన్ని వదలక పార్టీ కోసం పనిచేసిన ఉద్యమ నేత ఎందరో సీనియర్ పార్టీ నాయకులతో కలిసి పని చేసిన అనుభవం తనకు ఉన్నది నాగయ్యగడ్డ ఒకప్పుడు కమ్యూనిస్టులు గడ్డగా పేరుగాంచిన చరిత్ర ఇటువంటి సీనియర్ నాయకులు ఉండబట్టే వచ్చిందనేది నేటికీ సత్యమైన మాట అన్నారు. నాగయ్య గడ్డ పోరాటాల పురిగడ్డ ఎందరో మహానుభావులకు పురుడు పోసిన నేల నాగయ్య గడ్డ తాను నమ్ముకున్న సిద్ధాంతం కష్టపడి బ్రతకడం అని తాను నేర్చుకున్న టైలరింగ్ వృత్తిని చేసుకుంటూ జీవనాన్ని సాగిస్తూ ఎవరి వద్దకు వెళ్లి తలవంచక నిలిచే ధైర్యవంతుడు కష్టపడి తన పిల్లలను చదివించి, పిల్లల భవిష్యత్తును ఉన్నత స్థితిలో చూడాలని కలలుతున్న మహనీయుడు కల నెరవేరుక పోయిందన్నారు. ఆయన ప్రతి ఒక్కరిని ఎంతో ఆప్యాయంగా పేరు పెట్టి పిలిచే వాళ్ళని ప్రతి ఒక్కరిని మర్యాదగా మందలించే వారని ఆయన అనారోగ్యం మృతి చెందటం మాకెంతో తీరని లోటని నాగయ్యగడ్డ వాసులు వాపోతున్నారు. సిపిఐ సీనియర్ నాయకులు గుండా రాజు మృతి పట్ల దిగ్భ్రాంతి తెలిపారు. ఎస్ ఆర్ యూత్ సభ్యులు పాషా, పల్సర్, మనోజ్, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# కొత్తగూడెం కోర్టు ప్రాంగణంలో అకౌంటెంట్ రూమ్ కొరకు శంకుస్థాపన సీనియర్ సివిల్ జడ్జి గొల్లపూడి భానుమతి



**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) –** కోర్టు ప్రాంగణంలో ప్రిన్సిపల్ జిల్లా కోర్టు అకౌంటెంట్ కార్యాలయ భవన నిర్మాణం కొరకు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గొల్లపూడి భానుమతి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, న్యాయవాదులు అనుబ్రోలు రాంప్రసాదరావు, జనపరెడ్డి గోపికృష్ణ,పిసరమల్లి నాగేశ్వరరావు, యాసా యుగంధర్ నాయుడు జి.మహేశ్వరరావు,ఉప్పుశెట్టి సునీల్, సీనియర్ సివిల్ కోర్ట్ సూపరింటెండెంట్ రామకృష్ణ, న్యాయాశాఖ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు రామిశెట్టి రమేష్, సెక్రటరీ దికొండ రవికుమార్, నిమ్మల మల్లికార్జునరావు, లగడపాటి సురేష్, న్యాయశాఖ సిబ్బంది, ఈ కోర్టు సిస్టమ్ ఆఫీసర్ డి.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ సాగర్ మృతికి కారుకులైన వారిపై చర్యలు తీసుకోవాలి

### గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు వినతి





**జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్) –** గిరిజన బిడ్డ పోలీస్ కానిస్టేబుల్ సాగర్ మృతికి కారుకులైన వారిని కఠినంగా శిక్షించాలని గిరిజన సంఘాల నాయకులు వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మళోత్ రాందాస్ నాయక్‌ని కోరారు. ఈయ మేరకు సోమవారం గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా ఏనుకూరు జిల్లా మండల కేంద్రంలో కానిస్టేబుల్ సాగర్ స్వగృహానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. గిరిజన సంఘాల నేతలు –సేవాలాల్ బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు లావుడ్య ప్రసాద్‌నాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్‌నాయక్, ఆదివాసి ఐకాస జెఎసివాసం రామకృష్ణదొర, సేవాలల్ సేన జిల్లా అధ్యక్షుడు మాళోత్ శివనాయక్, భారతీయ గోర్ బంజారాపోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రవిచంద్రచౌహన్, సేవాలల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాన్సిరాంనాయక్, నిషేధించం ఎల్‌హెచ్‌పిఎస్ బానోత్ రమేష్‌నాయక్, ఏజెన్సీ పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు లాల్ సింగ్‌నాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా కన్వీనర్ భూక్య మంగీలాల్ నాయక్‌లు పాల్గొన్నారు. కానిస్టేబుల్ సాగర్ కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా, భార్యకు విద్య అర్హతకు తగ్గట్టుగా ప్రభుత్వ ఉద్యోగం తక్షణమే ఇవ్వాలని, జిల్లా కేంద్రంలో 1000 గజాల స్థలాన్ని కుటుంబానికి ఇవ్వాలని, ఇద్దరు పిల్లల చదువుల పూర్తి బాధ్యత ప్రభుత్వం భరించాలని. కానిస్టేబుల్ సాగర్ మృతికి బాధ్యులైన పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# మధుకాన్ షుగర్స్‌లో ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ నిర్వహణ

**-ఎండీ నామ కృష్ణయ్య స్వామి ఆధ్వర్యంలో జరిగిన పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీ నామ**











**ఖమ్మం (సూర్య బ్యూరో):**
నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామంలోని మధుకాన్ షుగర్స్ & పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌లో సోమవారం సాయంత్రం అయ్యప్ప మహాపడి పూజ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, నామ సోదరులు నామ రామారావు, నామ శీతయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం మధుకాన్ షుగర్స్ ఎండీ నామ కృషయ్య స్వామి నేతృత్వంలో, పాక తిల్లం నారాయణ నంబూద్రి గురుస్వామి ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య గణపతి, సుబ్రహ్మణ్యం, అయ్యప్పస్వామికి పుష్పాలంకరణ పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద మండపాలు... పుష్పాల అలంకరణ, విద్యుత్ కాంతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్వామి వారి పడిపూజకు హాజరైన గాయకుడు జి. శ్రీనివాస్ కుమార్ (డప్పు శ్రీను గురు స్వామి) ఆలపించిన అయ్యప్ప స్వామి పాటలు భక్తులందరినీ ఆకట్టుకున్నాయి. "స్వామియే శరణం అయ్యప్ప", "శరణం శరణం అయ్యప్ప" అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో రాజేశ్వరపురం మార్మోగింది. ఈ మహాపడి పూజ మహోత్సవానికి పెద్దఎత్తున అయ్యప్ప భక్తులు, స్వాములు హాజరై అయ్యప్ప నామస్మరణ, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. అనంతరం స్వామి వారికి ప్రసాదం పంపిణీ చేసి పూజా కార్యక్రమాలను ముగించారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరావు మాట్లాడుతూ అయ్యప్పస్వామి దీక్ష ఎంతో పవిత్రమైనదని... భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించే స్వాములుకు దైవానుగ్రహం ఎప్పుడూ ఉంటుందన్నారు. అయ్యప్ప స్వామి పూజలు భక్తులను ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దుతాయని, ఈ పూజలో పాల్గొన్న ప్రతీ ఒక్కరూ శాంతి, ఆనందం పొందారని తెలిపారు. నామ కృష్ణయ్య స్వామి అయ్యప్ప స్వామి వారి పాద సేవలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో చెరకు రైతులు, ఫ్యాక్టరీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి



**వేంసూరు సూర్య మేజర్ న్యూస్**
వేంసూరు మండలం భీమవరం గ్రామంలో సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఐకెపి ద్వారా ఎమ్మెల్యే ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమాయి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుల సంక్షేమం కోసం సన్నారకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఈ సీజన్లో రైతులకు ముందుగానే ఏర్పాటు చేసి సన్నారకం వరి ధాన్యం ఐదు వందల రూపాయలు బోనస్ అందించటం దేశ చరిత్రలోనే మొట్టమొదటిసారి మన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభిస్తుంది పట్టణ గ్రామాల్లో రైతులు సంబంధిత అధికారులు ద్వారా పూర్తి సమాచారం తెలుసుకొని వరి కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ మండల నాయకులు పుచ్చకాయల సోమిరెడ్డి ఎర్ర సత్యం మహమ్మద్ పైజుద్దీన్ బొమ్మన బోయిన వెంకటేశ్వరరావు చంటి వంట రమేష్ ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మల్లు నందిని పూజలు



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-**
తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం స్వయం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని సోమవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవారికి,అమ్మవారికి నందిని పట్టు వస్త్రాలు సమ్పరించారు. అనంతరం అర్చకులు ఆమెకు వేద ఆశీర్వచనం చేసి, శేష వస్త్రములతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదములను అందించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కొత్తూరు జగన్మోహన్ రావు,ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,ఉపాధ్యక్షుడు బండారు నర్సింహారావు,శీలం శ్రీనివాసరెడ్డి,బొగ్గుల గోవర్ధన రెడ్డి, అనుమోలు కృష్ణారావు, నవీన్ రెడ్డి, వేజండ్ల సాయికుమార్, నన్నపనేని రామారావు, కర్నాటి సుధాకర్ రెడ్డి,రాజీవ్ గాంధీ,అయిలూరి రంగారెడ్డి,షేక్ ఇస్మాయిల్,జి.బాబురావు,ఆటో శీను, మహిళ నాయకులు శ్రీదేవి, శారద, ఎస్.కె సల్మా, ఆలయ సూపర్డెంట్ విజయ కుమారి, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ, ముఖ్య అర్చకులు మురళీమోహన్ శర్మ, అర్చకులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## జోరుగాసాగుతున్న కోటమైసమ్మ జాతర

**-వర్షంలోను జనతాకిడి**









**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి అక్టోబర్14 )మండలం దసరా పండుగ సందర్భంగా సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి ఆలయం వద్ద జరుగుతున్న జాతర మూడో రోజు జోరుగా సాగుతుంది. జాతరకు వర్షం కల్గిస్తున్నా... జనాల తాకిడి తగ్గటం లేదు. వర్షం వచ్చేసమయంలో దుకాణాల టెంట్లు ఆలయల ప్రాంగణం, సత్రాల వద్ద తలదాచుకుంటూ వర్షం తగ్గిన సమయంలో జాతరలో వినోదసాధనాలు ఎక్కి కేరింతలు కొడుతున్నారు.జాతరలో యువకుల సందడి అంతా ఇంతా కాదు. బూరల ధ్వనులతో జాతరను హెూరెత్తిస్తున్నారు.యువకుల చేష్టాలు శృతిమించితే వెంటనే పోలీసులు రంగంలోకి దిగి బూరలను లాక్కొంటున్నారు సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై ఎన్.రాజారాంలు స్వయం ట్రాఫిక్ నియంత్రిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తూనారు..పోలీసుల ముందుస్తు చర్యలతో జాతరలో ట్రాఫిక్ ఇబ్బంది మలు లేకుండా పోయాయి.జాతరకు ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులతో కోటమైసమ్మ తల్లి దర్శించుకోని పూజలు చేశారు.